Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 186 | సోమవారం, మార్చి 18 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..



## రేవంత్ రెడ్డి ఖబడ్దార్.. నోరు, ఒళ్లు దగ్గరపెట్టుకో.. సీఎంకు ఈటల వార్నింగ్

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సంచలన కామెంట్లు చేశారు. నోరు, ఒళ్లు దగ్గరపెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడాలని.. ఏది పడితే అని మాట్లాడతామంటే జనాలు చూస్తూ ఊరుకోరంటూ హెచ్చరించారు. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోంది.. అప్రజాస్వామికంగా మాట్లాడితే.. ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్‌కు పట్టిన గతే నీకూ పడుతుందంటూ రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డే అందరికీ వార్నింగులు ఇస్తూ.. ఛాలెంజ్‌లు విసరటం చూస్తుంటాం.. కానీ రేవంత్ రెడ్డికే, అది కూడా సీఎం పదవిలో ఉండగా మాస్ వార్నింగ్ ఇచ్చారు ఈటల రాజేందర్.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు - అధికారుల కీలక సూచనలు..!!

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు ఏపీ వ్యాప్తంగా పరీక్షలు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు 7, 25,620 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6,23,092 మంది ఉండగా.. గత ఏడాది ఫెయిలై అయిన విద్యార్థులు 1,02,528 మంది ఉన్నారు. లీకేజీలను అరికట్టేందుకు ప్రశ్నాపత్రానికి ప్రత్యేక యూనిక్ కోడ్ నంబర్ ప్రింట్ చేశారు. సర్వం సిద్ధం రేపు (మార్చి 18) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3,473 ఎగ్జాం సెంటర్లను విద్యాశాఖ సిద్ధం చేసింది. ప్రధాన పరీక్షలు 28వ తేదీతో ముగియనుండగా.. మిగతా రెండు రోజులు ఓరియంటల్, ఒకేషనల్ పరీక్షలు జరుగుతాయి. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకురాకుండా నిషేధించారు. 130 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

# కవితపై ఈడీ ప్రశ్నల వర్షం

## : ఢిల్లీ వెళ్లి ఎమ్మెల్సీని కలిసిన కేటీఆర్, హరీశ్ రావు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవితను ఆమె భర్త అనిల్ తోపాటు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఆదివారం కలిశారు. కవిత అరెస్టును సవాల్ చేస్తూ అనిల్ సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనున్నట్లు సమాచారం. కాగా, ఢిల్లీ మద్యం కేసులో శుక్రవారం అరెస్ట్ అయిన కవితకు రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి మార్చి 23 వరకు ఈడీ కస్టడీ విధించిన విషయం తెలిసిందే. కవిత తొలిరోజు విచారణ పూర్తి ఢిల్లీ లిక్కర్ కేసులో రిమాండ్‌లో ఉన్న కవిత ఆదివారం తొలిసారిగా ఈడీ విచారణ ఎదుర్కొన్నారు. కవితపై ఈడీ ప్రశ్నల వర్షం కురిపించింది. కవిత వాటిలో కొన్నింటికి సమాధానాలు చెప్పగా.. మరికొన్ని ప్రశ్నలకు మౌనంగా ఉండిపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చిన రూ. 100 కోట్లు ఎలా వచ్చాయని, లిక్కర్ పాలసీ ద్వారా సంపాదించిన రూ. 192 కోట్ల గురించి ఆధారాలు చూపించి అధికారులు కవితను ప్రశ్నలు అడిగారు. కవిత కొనుగోలు చేసిన ఆస్తి పత్రాలు చూపించి ప్రశ్నించారు. ఇంకా ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారని ఈడీ అధికారులు ఆరా తీశారు. విచారణను ఈడీ అధికారులు వీడియో రికార్డు చేశారు. కాగా, విచారణ అనంతరం కవితను ఆమె భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీశ్ రావు కలిశారు. కవిత యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులో న్యాయ పోరాటం చేద్దామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాది మోహిత్ రావు కూడా కవితను కలిశారు. మరోవైపు, సోమవారం సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్ కంటెంప్ట్




అఫిడవిట్ దాఖలు చేయనున్నారు. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ అఫిడవిట్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది.
కాగా, శుక్రవారం కవితను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు శనివారం రౌస్‌ఎవెన్యూ కోర్టులో ఆమెను హాజరుపర్చారు. ఇరుపక్షాల వాదనల అనంతరం కోర్టు మార్చి 23 వరకు ఈడీ కస్టడీ విధించింది. అయితే, ఈడీ కస్టడీలో ఉన్న సమయంలో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కుటుంబసభ్యులు, న్యాయవాదులు కలుసుకునే వెసులుబాటును కవితకు కోర్టు కల్పించింది.

### కంచెలు బద్దలు కొట్టి

# స్వేచ్ఛను కల్పించాం

## - సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** సామంతులలాగా అధికారం కొద్ది మంది అధికారుల చేతిలో పెట్టకుండా అధికారులందరికీ పాలనలో స్వేచ్ఛను కల్పించి పారదర్శకతను తీసుకువచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ధర్నాచౌక్ వద్దు అన్న వారిని కూడా ధర్నా చేసుకోనిచ్చిన ప్రభుత్వం మాదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో రేవంత్ మాట్లాడారు.
నిజాంను తరిమికొట్టిన చరిత్ర ఉన్న తెలంగాణ మళ్లీ అలాంటి రాజరిక పోకడలు అవలంబించిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పారన్నారు. ప్రగతిభవన్ కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు ప్రవేశం కల్పించామని, ముఖ్యమంత్రి సహా మంత్రులందరూ ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. ఉద్యమంలో మాట్లాడిన మాటలను మర్చిపోయి కేసీఆర్ తెలంగాణ సంస్కృతిని చెరిపే ప్రయత్నం చేశారన్నారు. మేం వచ్చిన తర్వాత జయజయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చి తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేశామన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత బస్సు తీసుకువచ్చి, ఆరోగ్య శ్రీ పరిమితి పెంచాం. గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్,. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చామన్నారు. తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరి కమిషన్(ఈఆర్సీ)లో కేసీఆర్ నాటిన గంజాయి మొక్క ఒకటి గృహజ్యోతి డబ్బులు ముందే డిస్కంలకు ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసు ఇచ్చిందని, ఇచ్చిన వ్యక్తి ఇంటి పేరు కూడా



తన్నీరని ఎద్దేవా చేశారు. ఈ తన్నీరుకు గతంలో రైతులకు ఉచిత విద్యుత్ డబ్బులు కేసీఆర్ ముందే ఇచ్చాడో లేదా తెల్వదా.
ఈ గంజాయి మొక్కలన్నింటిని సమూలంగా పీకేస్తాం' అని రేవంత్ హెచ్చరించారు.

**స్వేచ్ఛకు మించింది ఏదీ లేదు**
గత ఏడాది డిసెంబర్ 3న తెలంగాణలో ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని, స్వేచ్ఛకు మించింది ఏదీ లేదని నిరూపించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువకుల ఆత్మబలిదానాలతో సమైక్య పాలన నుంచి విముక్తి పొంది ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో కేసీఆర్ రాజరికపోకడలను మళ్లీ తీసుకువచ్చారు. తన వారసులే ఆధిపత్యం చెలాయించాలని కోరుకున్నారు. కేసీఆర్ నిజాం నకలునే మళ్లీ చూపించాడు. ప్రశ్నిస్తే అణచివేయాలనుకున్నాడు. తిరుగుబాలు చేసి నవారందరినీ అణచివేశాడు. దీంతో ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పరిపాలనను తీసుకువచ్చారని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

**కవిత అరెస్టుపై సైటర్లు**
కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమ్మగారు లేకపోతే.. బతుకమ్మ ఆగదంటూ సెటైర్లు పేల్చారు.

### సీఎం రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానం

# ఎమర్జెన్సీ ల్యాండింగ్..

## పెద్ద ప్రమాదమే తప్పిందిగా..!?



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్న ప్రభాకర్, దీప్ దాస్ మున్షీ ఉన్న ఇండిగో విమానం.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మళ్లీ శంషాబాద్ విమానాశ్రయంలోనే ల్యాండింగ్ అయింది. అయితే.. ఇందుకు కారణం విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్యే. దీంతో.. రేవంత్ రెడ్డి ముంబయి ప్రయాణం గంటన్నర ఆలస్యమైంది.
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు సభ ముంబయిలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఈ సభకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి.. విమానంలో బయలుదేరగా.. టేకాఫ్ అయిన కాసేపట్లోనే ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే.. సాంకేతిక లోపం తలెత్తటంతో.. మళ్లీ వెంటనే శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ సాంకేతిక సమస్య కారణంగా వీరి ముంబయి ప్రయాణం దాదాపు గంటన్నర పాటు ఆలస్యమైనట్లు తెలుస్తోంది.మధ్యాహ్నం సుమారు రెండున్నర సమయంలో ఇండిగో విమానంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీప్ దాస్ మున్షీ.. అందరూ కలిసి వెళ్లాల్సి ఉంది. అయితే.. సీఎం రేవంత్ రెడ్డి సహా మిగతా నేతలంతా ముంబయికి వెళ్లాల్సిన ఇండిగో విమానంలో కూర్చోగా.. టేకాఫ్ అయింది.
టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం కారణంగా ఇంజన్ వేడెక్కడం గమనించిన పైలట్.. వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. దీంతో.. పెద్ద ప్రమాదమే తప్పినట్టయింది.

## సరికొత్త ప్రచారాస్త్రాన్ని చేపట్టిన తెలంగాణ

**హైదరాబాద్:** సార్వత్రిక ఎన్నికల ముందు తెలంగాణలో భారతీయ జనతా పార్టీ సరికొత్త ప్రచారాస్త్రాన్ని సిద్దం చేసింది. బీజేపీ సీనియర్ నేత లక్ష్మణ్‌తో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ప్రశ్నిస్తున్న తెలంగాణ పేరుతో వెబ్‌సైట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు తెలంగాణ పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఇచ్చిన గ్యారంటీల అమలు జరిగే వరకు కాంగ్రెస్?ను వెంటాడుతామని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలకు అమలు చేసే పత్తా లేకుండా పోయిందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో నేటి నుంచే ప్రశ్నించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ కుటుంబ పాలనలో తెలంగాణ తల్లి బంధీ అయిందని, ఉద్యమాలతో మొదలైన బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని మంట గలిపిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచిందని ధ్వజమెత్తారు. అందుకే భారతీయ జనతా పార్టీ నేటి నుంచే ప్రశ్నించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు కిషన్ రెడ్డి.

# బీజేపీలో చేరకపోతే అంతే..:

## మోడీపై రాహుల్ సంచలన ఆరోపణలు

**ముంబై:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బీజేపీ, ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేశారు. ఆదివారం ముంబైలో జరిగిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. ఈవీఎమ్‌లు, ఈడీ, సీబీఐ లేకుండా ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల్లో గెలవలేరని రాహుల్ ఆరోపించారు. మోడీ శక్తి కోసం ఒక ముసుగు అని అన్నారు. మహారాష్ట్రకు చెందిన ఓ నాయకుడు తన తల్లి సోనియా గాంధీ వద్దకు వచ్చి ఏడ్చాడని.. ఈ శక్తితో తాను పోరాడ లేనని, అలా చేసి జైలుకు వెల్లడం ఇష్టం లేదని బాధపడ్డాడని రాహుల్?చెప్పుకొచ్చారు. మోడీ




56 అంగుళాల ఛాతీ లేని నిస్సార మనిషి అని విమర్శించారు. నరేంద్ర మోడీకి అవినీతిపై గుత్తాధిపత్యం ఉందంటూ ఆరోపణలు గుప్పించారు. సమాజంలో పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ద్వేషాన్ని ఎత్తిచూపడానికి తాను భారత్‌జోడో యాత్రలను ప్రారంభించాల్సి వచ్చిందని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ దేశ రాజు(ప్రధాని మోడీ) ఆత్మ ఈవీఎంలో ఉందని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. మరోసారు ఈవీఎం?లను ఉపయోగించుకుని అధికారంలోకి రావాలని వారు అనుకుంటున్నారని ఆరోపించారు. అయితే ఈవీఎంకు ఉండే వీవీప్యాట్ రశీదు చాలా ముఖ్యమని అన్నారు. వీవీప్యాట్‌ని కూడా లెక్కించమని తాము భారత ఎన్నికల సంఘాన్ని కోరామని, కానీ తమ డిమాండ్ అంగీకరించలేదని తెలిపారుదేశం కొద్దిమంది చేతుల్లోకి వెళ్లిందన్న రాహుల్ గాంధీ.. దేశం కేవలం 23 మంది పారిశ్రామికవేత్తలు, 90 మంది అధికారుల చేతుల్లో నడుస్తోందని విమర్శించారు. ఇందులో పేద దళితులు, గిరిజనులు ఎవరూ కనిపించరని, దేశంలో నియంతృత్వం మాత్రమే కొనసాగుతోందని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడంలో మోడీ ప్రసిద్ధి రాహుల్‌గాంధీ విమర్శించారు. సరికొత్త ప్రచారాస్త్రాన్ని చేపట్టిన తెలంగాణ బీజేపీ దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోంది.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగరి ప్రితమ్ ఎన్నికైన సందర్భంగా వారిని సన్మానించిన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్

**తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి**

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో 16 కులాలకు గాను వారి వారి కార్పొరేషన్ నామెనేటెడ్ పదవులు ఇస్తామని సిఎం చెప్పారు అందులో భాగంగా శనివారంనాడు 37 కార్పొరేషన్ నామెనేటెడ్ పదవులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది వాటిని ప్రభుత్వం జారీ చేసింది ఇందులో బాగంగా టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగరి గారి ప్రితమ్ ఎన్నికైన సందర్భంగా ప్రితమ్ వారి స్వగృహం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ ఆయనను శాలువాతో సన్మానించి పూల మొక్క అందించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయనతో కొద్ది సేపు మాట్లాడారు రాష్ట్రంలో పదేళ్ళలో గత ప్రభుత్వం ఎస్సీలకు వారికి వచ్చే నిధులను దుర్వినియోగం చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై



ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ నిధులు త్వరగా అందించాలని ఎస్సీ యొక్క సమస్యలను పరిష్కరించాలని అశోక్ కోరారు. దీనికి ప్రితమ్ స్పందించి ఎస్సీలకు త్వరగా న్యాయం చేస్తారని హామీ ఇవ్వడం జరిగిందనీ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్షం సతిష్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# ఒత్తిడికి లోను కావద్దు..ప్రశాంతంగా రాయండి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**
**- పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
10 వ తరగతి పరీక్షలకు సోమవారం హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆల్ ది బెస్ట్ శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి పట్టుదలతో 10 తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైనటువంటి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి



వత్తిడి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు.
పరీక్ష రాసేనందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు సురక్షిత మంచినీరు నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని మీరందరూ ఎలాంటి అక్రమాలకు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆకాంక్షించారు.

# ఇలా ఉంటే రోగాలు గ్యారెంటీ!

**- గబ్బుకు నిలయం పోస్ట్ ఆఫీస్ సెంటర్**
**- పేరుకుపోయిన చెత్తాచెదారం**
**- డ్రైనేజీని చెత్తకుండీగా మార్చేసిన వ్యాపారస్తులు**
**- ప్రక్కనే స్కూలు ఆందోళనలో తల్లిదండ్రులు**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
ఇక్కడ పారిశుధ్యం పడకేసింది.. ఇటువైపు మున్సిపాలిటీ వారు కన్నెత్తి చూడరు.. కళ్ళ ముందు పేరుకుపోయిన చెత్త కనిపిస్తున్న తమకెందుకులే అన్నట్లుగా మున్సిపల్ అధికారులకు ఉందని జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు.. ప్రతిరోజు ప్రధాన కూడలిలో పేరుకుపోయిన చెత్తను తీసివేయించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది కానీ ఇక్కడ ఆ జాడలు ఏ కోసాన కనిపించడం లేదనేది ఇక్కడ పేరుకుపోయిన చెత్తను చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని జనం కన్నెర్ర చేయడం గమనార్హం. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ రింగ్ రోడ్డు ఏరియా ప్రాంతంలో పారిశుద్ధ్యం అత్యంత దారుణంగా ఉంది. ఈ ప్రాంతంలో సింగరేణి హై స్కూల్ ఉన్నది. హైస్కూల్ ప్రహరీ గోడ పక్కనే పెద్ద మొత్తంలో చెత్త పేరుకుపోయి దర్శనమిస్తుంది. కొందరు వ్యాపారాలు వ్యర్థాలను ప్లాస్టిక్ కవర్లో కట్టి కుప్పలుగా వేయడంతో వాటిని చూస్తున్న జనం బాబాయ్ ఇలా ఉంటే రోగాలు రావా అంటూ పలువురు ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొంది. జాతీయ రహదారి పక్కనే ఈ దుస్థితి ఉండడం వల్ల ప్రజలు మున్సిపాలిటీ పారిశుధ్యం తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాంసం వ్యాపారులు వ్యర్థాలను ఒక





కవర్లో కట్టి ఎదురుగా ఉన్న డ్రైనేజీలో వేయడం వల్ల డ్రైనేజీ మొత్తం అస్తవ్యస్తంగా తయారయింది. గాలివీచిన సమయంలో పేరుకుపోయిన చెత్త నుండి దుర్వాసన రావడంతో వాహనదారులు పాదాచారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ సమస్య గత కొన్ని నెలలుగా ఉన్నప్పటికీ మున్సిపాలిటీ పారిశుద్ధ్య విభాగం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని సింగరేణి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలని ప్రజలు సూచిస్తున్నారు. మున్సిపాలిటీ నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన చెత్తతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని మహిళలు కలవర పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి పోస్ట్ ఆఫీస్ సెంటర్ సింగరేణి హై స్కూల్ పక్కన పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మున్సిపాలిటీ ముందు ఆందోళన తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు.



# ఉర్దూఘర్ షాది ఖానా యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా నయీమ్ ఖురేషి ఎన్నిక

**- అభినందనలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :** కొత్తగూడెం షాదిఖానా ఉర్దూఘర్ యాజమాన్య, నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా నయీమ్ ఖురేషి ఎన్నికయ్యారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె పాషా ఆదివారం నయీమ్ ఖురేషితో పాటు నూతన కమిటీ నాయకులు మహమూద్ అహమ్మద్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ ముఖిద్ సటే, ఎండి.బుక్షణాలకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఉర్దూఘర్, షాది ఖానా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, పేద కుటుంబాలు శుభకార్యాలు జరుపుకునేందుకు అందుబాటులో ఉన్న షాది ఖానా అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతోందని దీన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పేద కుటుంబాలకు అందుబాటులో తేవాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉందన్నారు. జిల్లా కేంద్రానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షులు నయీమ్ ఖురేషి మాట్లాడుతూ షాది ఖానా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో అదే విధంగా సహా కమిటీ నాయకుల సహకారంతో షాదిఖానాలో సకల సౌకర్యాలు కల్పించి పేదలకు పూర్తిస్థాయిలో అందుబాటులో తెస్తామని తెలిపారు. శుభకార్యాలు జరుపుకునేందుకు కులమంతాలకతీతంగా పేదలకు షాది ఖానా ఉచితంగా అందిస్తామని తెలిపారు. సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం, నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని కోరారు. తమకు భాద్యతలు అప్పగించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హమీద్, రిస్కిన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం

**బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**



**తెలంగాణ వీణ / ఉప్పల్** మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖరారైన సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ని వారి నివాసంలో కలిసి జరగబోయే ఎంపీ ఎన్నికలలో వారి పూర్తి మద్దతు సహకారము ఉండాలని కోరడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ శాలువాతో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతూ వారి పూర్తి మద్దతు సహకారము ఎల్లవేళలా ఉంటుందని మల్కాజ్గిరిలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, నాయకులు కార్యకర్తలు అందరం కలిసి కృషిచేసి భారీ మెజారిటీ కోసం లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# సికింద్రాబాద్ జై స్వరాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఆర్ ఎస్ జె థామస్



**సికింద్రాబాద్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలోని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ జై స్వరాజ్ పార్టీ అభ్యర్థిగా ఆర్ ఎస్ జె థామస్ ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావుగౌడ్ ఖరారు చేశారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన థామస్ సీనియర్ జర్నలిస్ట్, అలాగే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమాజం పట్ల ఆయనకు ఉన్న సేవా దృక్పథాన్ని పరిగణనలోకి తీసుకుని థామస్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు కాసాని తెలిపారు. సికింద్రాబాద్ లో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ సమావేశాల్లో థామస్ ను కండువా కప్పి పార్టీలోకి కాసాని ఆహ్వానించారు. అనాధలు, అభాగ్యులు, పేదలకు తన ఎన్జీఓ సంస్థ ద్వారా సేవలు అందించే థామస్ జై స్వరాజ్ పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులయ్యారు. సామాన్య ప్రజల సమస్యలను మరింతగా పరిష్కరించాలంటే రాజకీయాల ద్వారానే సాధ్యమని ఆలోచించి జై స్వరాజ్ పార్టీలో చేరానని ఆర్ ఎస్ జె థామస్ అన్నారు. తన పట్ల నమ్మకంతో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఖరారు చేసిన జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావుగౌడ్ కు థామస్ ధన్యవాదాలు తెలిపారు.

# ఉప్పల్ మినీ శిల్పారాం కల్చరల్ ప్రోగ్రామ్స్,



**తెలంగాణ వీణ / ఉప్పల్**
ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు మంజీరా అకాడమీ అఫ్ కూచిపూడి డాన్స్ గురువు రేణుక ప్రభకర్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. కృష్ణ జనన శబ్దం, నమశ్శివాయతే, ఆనంద నర్తన గణపతిమ్, అన్నమాచార్య కీర్తనలు, సరస్వతి కీర్తన, మోదమున,కంజదళయాదాక్షి , అయిగిరి నందిని, కొలువైఉన్నడే మొదలైన కీర్తనలను శ్రీ ప్రణతి, కుమారి దేవిక రాజు, కౌముది, రూప రవళి కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# విజయ కనక దుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్



**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** కూకట్ పల్లి నియోజక వర్గం లోని, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలని 6వ ఫేజ్ లోని శ్రీ శ్రీ శ్రీ విజయ కనక దుర్గ దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా, అమ్మవారిని దర్శించుకొని, ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించిన, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్, మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జి వి అర్) తో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్లకోమాపై ఇసీఐఎల్ చౌరస్తాలో అవగాహన ర్యాలీ




**తెలంగాణవీణ, కాప్రా :** గ్లకోమా వీక్ సందర్భముగా ఈసీఐఎల్ చౌరస్తాలోని సోలిస్ ఆసుపత్రి యాజమాన్య బృందము, సిబ్బంది, డాక్టర్స్ గ్లకోమాపై ఆదివారం అవగహనా ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో అవగాహనా సదస్సులు నిర్వహించి గ్లకోమా పై ప్రజల్లో అవగాహనా కల్పించారు. ఇందులో భాగంగా డాక్టర్స్ మాట్లాడుతూ గ్లకోమా అనేది ఆప్టిక్ నరాలకి హాని కలిగించే వ్యాధి అని ,ఆప్టిక్ నరాల దెబ్బతినడం వల్ల అంధత్వం ఏర్పడవచ్చు అని, వయస్సుతో పాటు గ్లకోమా ముప్పు పెరుగుతుందన్నారు. 40 ఏళ్లు పైబడిన వారిలో ఈ సమస్య ఎక్కువ వస్తుందని పేర్కొన్నారు. కోలుకోలేని దృష్టి నష్టానికి గ్లకోమా ప్రధాన కారణం మరియు గ్లకోమాను ముందుగా గుర్తించడం వలన మరింత దృష్టి నష్టాన్ని నివారించవచ్చు. మరింత సమాచారం కొసం 9515999405 ఫోన్ లో సంప్రదించవచ్చున్నారు. ర్యాలీలో వైద్యులు అశోక్, ఆనంద్ నమ్రతలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగారి గారి ప్రీతం



**తెలంగాణ వీణ, కాప్రా :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ నాయకులు నగారి గారి ప్రీతం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్, తోటకూర శ్రీకాంత్, జీవన్, తదితరులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర ప్రణాళిక సంగం వైస్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నేత వెంకటేష్



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంగం నూతన వైస్ చైర్మన్ గా నియమితులైన డా.జి.చిన్నారెడ్డి టీవిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్ట మాజీ ఇంచార్జ్ కె.వెంకటేష్ ఘనంగా సన్మానించారు.ప్రణాళిక సంగం వైస్ చైర్మన్ గా ఇటీవల పదవి భాద్యతలు చేపట్టిన చిన్నారెడ్డిని వెంకటేష్ ఆదివారం బేగంపేట్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

# 10వ,తరగతి” విద్యార్థులకు “ఆల్ ది వెరీ బెస్ట్”

## తుంగతుర్తి రవి,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**తెలంగాణ వీణ / ఉప్పల్** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపటినుండి ( మార్చి18) 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి 10వ తరగతి విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు.సరైన ప్రణాళికలు రూపొందించుకొని, విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షల సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి ముందే పరీక్షా హాళ్లకు చేరుకునే విధంగా పక్క ప్రణాళిక చేసుకోవాలని తుంగతుర్తి రవి విద్యార్థులకు సూచించారు.

# రేవంత్ నోరు, ఒళ్ళు దగ్గరపెట్టుకో

## ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు ఖబర్దార్...





**తెలంగాణవీణ, మేడ్చల్ ప్రతినిధి**
నడమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ నెలరోజుల్లోనే రెండు నాల్కలధోరణితో మాట్లాడుతున్నారనీ మల్కాజి గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఫైర్ అయ్యారు. ఎన్నికల ప్రచారం లో బాగంగా ఆదివారం ఉప్పల్ నియోజక వర్గంలో ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు...అనంతరం ఈటెల మీడియా సమావేశంలో మాట్లాడారు. మోదీగారు మా పెద్దన్న, ఆయన ఆశీర్వాదం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని కేటాయించారు అని చెప్పిన సీఎం.. మళ్లీ మోదీ ఎంది అనిమాట్లడుతున్నారు. కెసిఆర్ కూడా అలానే మాట్లాడారు. ఆయనకు పట్టిన గతే మీకు పడుతుంది. నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకో. అధికారం ఉందని ఎది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్దంగా లేరు. కెసిఆర్ ఫోన్ టాపింగ్ చేస్తున్నారు అని విమర్శించిన వీరు కూడా ఫోన్ టాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అప్రజాస్వామికం వ్యవహరిస్తే ఖబర్ధార్. పిల్లి కళ్ళు మూసుకొని పాలుతాగినట్టు వ్యవహరిస్తున్నారు..రాహుల్ గాంధీకి ఫండ్స్ పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తుల ఎంత వేదిస్తున్నది, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుంది. ఒక్క రాష్ట్రంలో ఉండి నేనే అన్నీ అనుకుంటున్నావు. నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారు అని మర్చిపోకు. మల్కాజిగిరిలో ఎవరు వచ్చిన ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టిన గెలిచేది బీజేపీనే అని ప్రజల ఆశీర్వాదం తమకే ఉందన్నారు. యుపిఏ లో అన్ని స్కాములే ం ఈటల రాజేందర్. యూపీఏ హయాంలో మంత్రులే జైలుకు పోయారు. ఎన్డీయే హయాంలో ఒక్క స్కాం లేదనీ ఈటెల అన్నారుగ్రామాల్లో, పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ది కేంద్ర నిధులతో జరుగుతున్నాయి. ఇప్పుడు అన్ని వస్తువులు మేడ్ ఇన్ ఇండియా. జి ఎస్ టీ అమలు చేసిన ఘనత మోడీ దేనన్నారు. 73 వేలకోట్ల రూపాయల ఆదాయం ఈరోజు 1 లక్ష 80 వేల కోట్లకు చేరుకుంది. డిజిటల్ పమెంట్ కి అమెరికాలో 10 ఏళ్లు పడితే మనదేశంలో ముడెళ్లే పట్టింది. దేశంలో కరోనా పేషంట్ దగ్గరికి వెళ్ళిన మొదటి మంత్రిని నేను. ధైర్యం నింపినం. ప్రపంచంకు వాక్సిన్ అందించిన దేశం భారత్ ది అన్నారు. మోదీకి 70 ఏళు ఉన్నా ఆయన ఆలోచన 20 ఏళ్ళ యువకునిగా ఉందన్నారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి మన విద్యార్థులను తీసుకువచ్చిన ఘనత మోడీది. అందుకే ఆయన్ని దేశ ప్రజలు ప్రేమిస్తున్నారు. కంపుకొడుతున్న రైల్వే స్టేషన్ లు విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ది చేస్తున్నారు. బడ్జెట్ లో 11.4 శాతం నిధులు మౌలికవసతుల కల్పించిన ఘనత బిజెపి ప్రభుత్వానిది. మహిళలకు చట్టసభల్లో 33 శాతం ఇచ్చిన దమ్మున్న నాయకుడు మోదీ అని అన్నారు.

# ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించిన ఐనాల శివాని







**తెలంగాణ వీణ / ఉప్పల్ :** ఐనాల శివాని ఆసియా పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో తన సత్తా చాటింది.డబ్ల్యూ పి సి భారత అధ్యక్షుడు దల్జీత్ సింగ్ డబ్ల్యూ పి సి రాష్ట్ర అధ్యక్షురాలు ఇంటూరి రేఖకు శివాని కృతజ్ఞతలు తెలిపారు. ట్రైనర్ ప్రదీప్ కుమార్ సహకారం ఎనలేనిది శివాని,పట్టుదల ఉంటే అసాధ్యం ఏదీ లేదు,ప్రదీప్ కుమార్,నేటి ఆధునిక రంగంలో పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఓ యువతి నిరూపించింది. లక్ష్యసాధనకు కృషి చేస్తే అసాధ్యాలను సుసాధ్యం చేయవచ్చని ఈ యువతి మరోసారి కళ్లకు కట్టింది. తెలంగాణ వాసి ఐనాల శివాని శనివారం కిర్గిస్థాన్‌లో జరిగిన ఆసియాపవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి మూడు బంగారు పతకాలు గెలుచుకుంది. పవర్‌లిఫ్టింగ్ లో భాగం అయిన స్కాట్స్ లో 100 కిలోలు, బెంచ్ ప్రెస్ 57.5 కిలోలు, డెడ్ లిఫ్ట్ 142.5 కిలోలతో రికార్డు సృష్టించి విజేతగా నిలిచింది. మూడు బంగారు పతకాలు సాధించి భారతదేశం తెలంగాణ పేరును ప్రపంచ స్థాయిలో ముందు నిలబెట్టింది.

ఈ సందర్భంగా ఐనాల శివాని మాట్లాడుతూ సహజంగానే ఆడపిల్లలను వెయిట్ లిఫ్టింగ్ చేయనివ్వరు. అది కేవలం అబ్బాయిల వల్ల మాత్రమే అయ్యే పనిగానే చూస్తారు. చిన్నతనం నుండే శిక్షణ పొందినా లేదా మెళకువలు తెలిసినా బాలికలకు కూడా బరువులు ఎత్తడం తేలిక అన్నారు. ప్రొఫెషనల్‌గా మారడానికి, శారీరక బరువు మానసిక సమతుల్యతను సాధించడానికి, బరువు నిర్వహణ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. శక్తిలో కూడా మార్పులు వస్తాయి. అబ్బాయిలతో పోలిస్తే మహిళా వెయిట్ లిఫ్టర్ల ఆహారం భిన్నంగా ఉంటుంది. బరువులు ఎత్తేటప్పుడు కండరాలు బిగుసుకుపోతాయి. బరువులు ఎత్తేటప్పుడు శ్వాస తీసుకోవడంలో తేడాలు ఉంటాయి. కానీ, సాధనతో వీటన్నింటిని అధిగమించాలని, మంచి ఆహారం, సరైన నిద్ర, స్ట్రెస్ లెవెల్స్ తో వాటన్నింటినీ బ్యాలెన్స్ చేసేందుకు ప్రయత్నించడం వల్లనే ప్రపంచ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించగలిగానని చెప్పింది. ట్రైనర్ ప్రదీప్ కుమార్ సహకారం ఎనలేనిది: శివాని,ప్రపంచ స్థాయిలో బంగారు పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన ప్రదీప్ కుమార్ మార్గదర్శకత్వం శిక్షణ వల్లే ప్రపంచ స్థాయికి వెళ్లగలిగాను అని శివాని అన్నారు. ఈ సందర్భంగా శివాని మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న భారత డబ్ల్యూపీసీ అధ్యక్షుడు దల్జీత్ సింగ్ కి రాష్ట్ర అధ్యక్షురాలు ఇంటూరి రేఖ కు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టుదల ఉంటే అసాధ్యం ఏదీ లేదు,ప్రదీప్ కుమార్, ఏఏఓ రాచకొండ, కృషి, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదు, గమ్యాన్ని చేరుకోవడానికి నిత్యం సాధన చేయాలి. ఈ ప్రక్రియలో చాలా అడ్డంకులు ఉన్నాయి. అవన్నీ దాటితే గమ్యాన్ని చేరుకోవచ్చు. అయినాల శివాని నిబద్ధత కలిగిన యువతి, క్రమ శిక్షణతో రోజూ సాధన చేసేది. ప్రపంచ స్థాయిలో బంగారు పతకాలు సాధించి తెలంగాణకు, భారతదేశానికి పేరు తీసుకురావడం ఆనందంగా ఉంది. తెలంగాణకు చెందిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నందుకు భారతదేశానికి చెందిన దల్జీత్ సింగ్ ఇంటూరి రేఖకు నేను కృతజ్ఞతలు తెలిపాను. క్రీడల్లో ప్రతిభ కనబర్చాలనుకునే క్రీడాకారులకు తనవంతు సహకారం అందిస్తానని ప్రదీప్ కుమార్ తెలిపారు.

# మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మల్కాజ్గిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి





**తెలంగాణ వీణ / ఉప్పల్** సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాబోవు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విజయానికి అందరూ సమిష్టిగా కృషిచేసి భారీ మెజార్టీతో మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ , మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ దయానంద ఎమ్మెల్సీ నవీన్ రావు లు పాల్గొన్నారు..

# శాంతినికేతన్ పాఠశాలలో వినూత్న రీతిలో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం

**విద్యార్థులకు వ్యక్తిత్వ శక్తి ఉపయోగపడే కార్యక్రమం**
**విద్యార్థుల ప్రత్యేక ప్రదర్శనలో తల్లిదండ్రులు**
**ఈ కార్యక్రమం ద్వారా సులువుగా విద్యను నేర్చుకునే పద్ధతి**








**తెలంగాణ వీణ/ వరంగల్ జిల్లా:-**

వరంగల్ పట్టణం దుర్గేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో గల శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పిల్లలకు విద్య వారి మేధాశక్తికి తోడ్పడుతూ వినూత్నంగా గత పది సంవత్సరాలుగా ఓపెన్ హౌస్ కార్యక్రమం అన్ని తరగతుల వారికి నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో ఈ సంవత్సరం కూడా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యను , వ్యక్తిత్వ శక్తి ఉపయోగపడే ద్వారా మౌంట్ సరి ఏజ్ పిల్లల నుండి 5వ తరగతి విద్యార్థుల వరకు అన్ని సబ్జెక్టులలో ముఖ్యమైన పాఠాల నుండి సేకరించి ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రులకు ప్రత్యేక రీతిలో ప్రదర్శించు బోధించారు. దీని ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యను ఎంత సులువుగా నేర్చుకుంటున్నారో అని తెలుస్తుంది. పాఠశాల కరస్పాండెంట్ శ్రీరాములు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటి పోటీ ప్రపంచంలో విద్యను బట్టి పట్టించే విధంగా కాకుండా విద్యార్థులు మెదడుపై ప్రభావం పడే విద్యను అందించకుండా . విద్యార్థుల తమ సొంతంగా ఆలోచింపజేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు అని తెలిపారు. తల్లిదండ్రులు పాఠశాల నిర్వహించిన కార్యక్రమంపై తమ పిల్లలు ప్రదర్శించిన రీతిని చూసి వారి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ శారదా దేవి, అశోక్ కుమార్, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ తో ఈటల రాజేందర్ ఆత్మీయ సమ్మేళనం




**తెలంగాణ వీణ / ఉప్పల్**

ఉప్పల్ డివిజన్ సూర్య నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఉప్పల్ గోల్డెన్ బోర్డ్స్ సీనియర్ సిటిజన్స్ తో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి షామీర్పేట్ ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు, అడ్వైజర్ జెట్టా సుధాకర్ ఈటల రాజేందర్ ను శాలువాతో సన్మానం చేశారు, అనంతరం డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ నిత్యము ప్రజలలో ఉండే నాయకుడు రాజకీయంలో ఆటుపోట్లు తెలిసిన నాయకుడు అందరికీ ఇష్టమైన నాయకుడు ఈటల రాజేందర్ కు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు, అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రస్థానానికి రావడానికి కారణం మోడీ, ప్రపంచ దేశాలలో డిజిటలైజేషన్ అభివృద్ధికి పది సంవత్సరాలు పడితే మోడీ ద్వారా మనకు మూడు సంవత్సరాలలో భారతదేశంలో ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని జీఎస్టీ అమలుపరచిన మోడీ భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో మూడో స్థానానికి తీసుకెళ్లాడని మోడీకి పాలన విషయంలో అలసట ఆయాసం లేవని నిత్యం ధర్మం దేశం ప్రజలు అని ఆలోచించే గొప్ప నాయకుడు మోడీ అని అన్నారు, ఈసారి మోడీ ని ప్రధానమంత్రి చేస్తే ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రస్థానం గా నిలుస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ నుండి నాకు అవకాశం ఇచ్చి ధర్మాన్ని కాపాడాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షులు డాక్టర్ శిల్పారెడ్డి, ఉప్పల్ మాజి శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, షామీర్పేట ధర్మారెడ్డి, తిండేరు హనుమంతరావు, వై సత్యనారాయణ, ఎనుముల మహేష్ కుమార్, మార్నేని ఫణిందర్,చంద్రమౌళి, పర్వేషకుమార్ సింగ్,గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ , రేవల్లి రాజు, కొల్లు బాలరాజ్, జాజుల నగేష్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, వర్కల రాజేందర్ గౌడ్, బౌరంపేట మురళి, నాని నాగరాజు గౌడ్, శ్రీధర్ గుప్తా, శ్రీరామ్ జ్యోతి, మద్దెల పద్మ, మేనక, గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ ప్రెసిడెంట్ షామీర్పేట యాదిరెడ్డి, వెంకటయ్య గౌడ్, మేకల వెంకట్ రెడ్డి,గోల్డెన్ బోర్డ్స్ సీనియర్ సిటిజన్ సభ్యులు బిజెపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## గంగపుత్రులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రికీ బీసీ మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం. తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి




**తెలంగాణ వీణ / ఉప్పల్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వివిధ బీసీ కులాలకు సంబంధించిన కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం. అందులో భాగంగా ముదిరాజులకు, గంగపుత్రులకు కలిసి ఉండే కార్పొరేషన్ ను ప్రత్యేకంగా గంగపుత్రులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు గంగపుత్ర సంఘం నాయకుడు తవిడబోయిన గిరిబాబు తెలిపారు. రామంతాపూర్ లో రామంతపూర్ బెస్త గంగపుత్ర సంఘం, తెలంగాణ గంగపుత్ర సంఘం నాయకులు గిరిబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గంగపుత్రుల అభివృద్ధికి ఇటు రాజకీయంగా అటు సామాజికంగా గంగపుత్రులు అభివృద్ధి చెందాలని వారి హక్కుల కాపాడడం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. మా గంగపుత్రులకు అనేక సమస్యలు ఉన్నాయి చెరువుల దగ్గర సమస్య ఉంది, బీసీ ఏ లో ఇతర కులాలను కలపకూడదు. 6 %ఖ% జీఓ ను రద్దు చేయాలి, అని అన్నారు,

## డివిజన్ లో ని సమస్యల పరిష్కారానికై పాదయాత్ర



**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ,ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయన మాట్లాడుతూ, ఆదిత్య నగర్ కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకోని, వారి విజ్ఞప్తి మేరకు,ఆదివారం రోజు కాలనీలో పాదయాత్ర చేపట్టడం జరిగిందని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గోపి, అశోక్, శ్రీనివాస్, ప్రసాద్, రాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్

**తెలంగాణ వీణ / ఉప్పల్**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లోని శ్రీ కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్లో నీలిమ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన స్థానిక కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ .ఈ కార్యక్రమంలో గున్నల అశోక్ రెడ్డి , పీసర్ల సత్తి రెడ్డి బద్దం అంజి రెడ్డి , బుచ్చి రెడ్డి , స్కూల్ యాజమాన్యం, శిబిరం నిర్వాహకులు భరత్ రెడ్డి, జవాన్ అతిక్ తదితరులు పాల్గొన్నారు,

## ఒంటికి వ్యాయామం ఎంత ముఖ్యమో దేశ ప్రజలకి మోడీ అంతే ముఖ్యం - ఈటల రాజేందర్



**తెలంగాణ వీణ / ఉప్పల్** ఆదివారం మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతివనం పార్క్ లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తో కలిసి మార్నింగ్ వాక్ చేసే వారిని మర్యాదపూర్వకంగా కలిసి బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ నాయకులను ఈటల రాజేందర్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామం ఒంటికి ఎంత అవసరమో దేశ ప్రజలకు మోడీ అంతే అవసరమని ప్రజలకు తెలియజేశారు.మంచి నాయకుని ఎన్నుకొని మల్కాజిగిరి అభివృద్ధికై కృషి చేయాలని మీడియా ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలుమహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## హబ్సి గూడ స్ట్రీట్ నంబర్ 8 లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వి ఆర్ హాస్పిటల్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** హబ్సిగూడ స్ట్రీట్మెంట్ 8 లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వి ఆర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్పిటల్ సేవలు ప్రజలకు అందుబాటులో తేవాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో బాల కృష్ణా రావు ,హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ విజయ్ కుమార్,బద్రా రెడ్డి ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీకి 25 లక్షలు నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్ :** చిల్కానగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీల్లో డ్రైనేజీ బాధలకు శాశ్వత పరిష్కారం, అడిగిన వెంటనే నిధులిచ్చిన సీఎం రేవంతన్న కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు.మొన్నటివరకు అధికార పార్టీ ఎమ్మెల్యే , కార్పొరేటర్ , ఉన్నా తీరని చిల్కానగర్ డివిజన్ ,శ్రీనగర్ కాలనీ వాసుల కష్టాలుఒక్కోక్కటిగా తీరుతున్నాయి. మల్కాజ్ గిరి ఎంపీగా ఉండి ఉప్పల్ సమస్యలపై అవగాహన ఉన్న రేవంత్ రెడ్డి సీఎం కావటం, సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ మందముల పరేమశ్వర్ రెడ్డి, ఉండటంతో పెండింగ్ పనులకు చకచకా అనుమతులు వస్తున్నాయి. ఇటీవలే చిల్కానగర్ ముస్లిం ,కురుమ ,రెడ్డి ,గ్రేవ్ యార్డ్ ల అభివృద్ధి కి 55 లక్షలు నిధులు కేటాయించిన సంగతి మనకు తెలిసిందే చాలా రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇబ్బందిపడుతున్న శ్రీనగర్ కాలనీ వాసుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది. సీఎం రేవంత్ రెడ్డికి విషయం తెలియజేయగానే వెంటనే దాదాపు25 లక్షల రూపాయల నిధులు ఇచ్చి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. తమ కాలనీలో ఎంతో కాలంగా ఎవరికీ పట్టని సమస్యగా ఉన్న డ్రైనేజీ ఇబ్బందిని తీరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి కాలనీ వాసులు ధన్యవాదాలు చెప్తూ, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని కలిశారు. సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తామంతా ఇక రేవంతన్న వెంటే అంటూ కాలనీ వాసులు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధీర్,బోళ్లమల్ల యాదయ్య,తూ ముకుంట బాలరెడ్డి,చిట్టెం రాంరెడ్డి, సల్ల ప్రభాకర్,కర్రె శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి,బ్రహ్మ చారి, చంద్రం,జగదీష్,సంతోష్, పాల్గొన్నారు.

## సీసీ కెమేరా ఓపెనింగ్ కార్యక్రమం లో పాల్గోన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** మల్లాపూర్ డివిజన్ కె యల్ రెడ్డి నగర్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లడుతూ : దుకాణాలు, కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద కాలనీ లలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఎక్కువైంది ఇటీవలి కాలంలో భద్రతా కోసం చాలామంది సీసీ కెమేరా లపై ఆధార పడుతున్నారు,ఇళ్లలో కాని, కాలనీలలో దొంగతనాలు జరిగిన కుడా దొంగలను గుర్తించి దొంగలకు పట్టించటం లో సీసీ కెమేరాలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు,ఈ కార్యక్రమం లో కాలనీ ప్రెసెడెంట్ మహేందర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి , లక్ష్మి , జయశ్రీ, బిఆర్ఎస్ నాయకులు వాసుగౌడ్ తదితరులు పాల్గోన్నారు ....

## విద్యార్థి నేతల పేరుతో మైనర్ బాలికలను చెరబడుతుండ్రు

### మైనర్ బాలిక శీలానికి వెలకట్టిన మధ్యవర్తులు

**తెలంగాణ వీణఅచ్చంపేట** విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో విద్యార్థి సంఘాలు ఏర్పడితే వాటిని తమ అవసరాలకు ఉపయోగించుకుంటూ సంఘాల పేర్లను బదనాం చేస్తున్నారు కొందరు విద్యార్థి సంఘాల నేతలు .రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడో చోట ఇలాంటి సంఘటనలు జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులే కాసులకు కక్కుర్తి పడి కాంప్రమైజ్ చేస్తూ ఇలాంటి సంఘటనలు బయటకు రాకుండా చేస్తున్నారు .ఇటీవల అచ్చంపేట పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని ఓ విద్యార్థి సంఘం నేత లోపరుచుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన సదరు విద్యార్థి సంఘం నేత విద్యార్థుల సమస్యలకు పరిష్కారం కోసం పలుమార్లు ఆ కళాశాలకు వెళ్లడంతో సదరు విద్యార్థినితో పరిచయం ఏర్పడింది .

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం రవికుమార్



**తెలంగాణ వీణ /ఉప్పల్,** రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, ప్రజాసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం రవికుమార్ కు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం తనవంతు కృషి చేయాలని సూచించారు. గడ్డం రవికుమార్ మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని గెలుపు కోసం అవసరమైన కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికు సంఘాలకు అర్జీ ప్రసాద్ ఎనలేని సేవలో చేశారు యూనియన్ నాయకులు



**తెలంగాణ వీణ ఏలూరు రూరల్ మార్చ్ 17 :** ఏలూరు కార్పొరేషన్ లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన నాయకుడు అర్జీ ప్రసాద్ పోరాటాల స్ఫూర్తితో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మరియు ఏఐటీయూసీ నిర్మాణానికి అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఆదివారం సాయంత్రం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మాజీ నాయకులు ఏఐటీయూసీ నాయ కులు అర్జీ ప్రసాద్ సంతాప సభ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. అర్జీ ప్రసాద్ చిత్రపటానికి ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పుచ్చ శంకర్ దొడ్డిగర్ల నాగబాబు ఏ ఐ టి యు సి నాయకులు కడుపు కన్నయ్య గేదెల నాగేశ్వరరావు ఎర్ర వెంకటేశ్వర్లు బేత శంకర్ ఎన్ ఎఫ్ ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వి శ్యామల తదితరులు చిత్రపటం వద్ద పుష్పాలనుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్జీ ప్రసాద్ ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఏలూరు నగరంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మరియు ఏ ఐ టి యు సి ని నిర్మాణం పరంగా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రసాద్ మరణం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కు ఏఐటియుసికి తీరని లోటని నాయకులు పేర్కొంటూ తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఎన్నికల నియమావళి అమల్లోవున్నందున స్పందన కార్యక్రమం రద్దు



**ఏలూరు,మార్చి 17:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున కలెక్టర్ వారి కార్యాలయము నందుమరియు జిల్లాలోని అన్ని డివిజనల్ కార్యాలయములు, మండల కార్యాలయములు మరియు మున్సిపల్ కార్యాలయములలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమము రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలియజేశారు.

## మీడియా కీలక పాత్ర





వివిధ దేశాల సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేసి పరస్పర అవగాహనతో ప్రజల మధ్య సామరస్య వాతావరణాన్ని పెంపొందించటకు మీడియా కీలక పాత్ర పోషిస్తున్నది. అందులో భాగంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియా , యూరోప్, ఆఫ్రికా , అమెరికా దేశాల మీడియా ప్రతినిధులు మనదేశంలో పర్యటించుటకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పర్యటన షెడ్యూల్ రూపొందిస్తున్నది. మీడియా ఎక్ఛేంజ్ లో భాగంగా ఈ నెల 17 ఆదివారం నుండి 20 వ తేదీ వరకు 12 యూరప్ దేశాల కు చెందిన 22 మంది మీడియా ప్రతినిధులు తెలంగాణ లో పర్యటించుటకు
హైదరాబాద్ చేరుకున్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో యూరోపియన్ మీడియా బృందానికి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హన్మంతరావు ఆదేశాల మేరకు రాష్ట్ర మీడియా అకాడమీ సెక్రెటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ మీడియా బృందం వెంట న్యూ ఢిల్లీ నుండి విదేశీ వ్యవహారాల మంత్రత్వశాఖ అధికారి చంద్రేశ్ సింగ్ వచ్చారు.యూరోప్ లోని ఆల్బెనియా, క్రొయేషియా, సైప్రస్, చెక్ రిపబ్లిక్, ఈస్తోనియ, ఫిన్లాండ్, లాట్వియా, లిథుయేనియా, పోలాండ్, రొమేనియా, సెర్బియా, స్లోవేకియా దేశాలలోని పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కు చెందిన 22 మంది ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఆదివారం గోల్కొండ కోట, శిల్పారామం లను సందర్శిస్తారు. ఈ నెల 18 న భారత్ బయోటెక్, టి హబ్, టి వర్క్స్, స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ లను, 19 న %ఖాదీ%, రామోజీ ఫిల్మ్ సిటీ లను సందర్శిస్తారు. ఆయా సంస్థల గురించి తెలుసుకుంటారు.



# రజాకార్” సూపర్

**రజాకార్ల రాక్షస పాలనను కళ్లకు కట్టినట్లు చూపిన సినిమా**
**తెలంగాణ తెగువను, పటేల్ క్రుషిని తెలియజేసిన మూవీ**
**కేసీఆర్ఈ సినిమా చూశాక నిజాం గొప్పోడని ట్వీట్ చేసే దమ్ముందా?**
**ముస్లిం రిజర్వేషన్లు కావాలంటున్న కాంగ్రెస్ నేతలూఈ సినిమా చూడండి**
**కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలార, రజాకార్ మూవీ చూసి ఒవైసీ పార్టీ ఎట్లాంటిదో తెలుసుకోండి**
**కేసీఆర్, ఒవైసీ, రజాకార్ పార్టీ కార్యకర్తలకు పాతబస్తీలో ఈ సినిమా చూపించండి**
**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు పడ్డ బాధలను, గోసను కళ్లకు కట్టినట్లు చూపిన సినిమా “రజాకార్”. నిజాం నియంత, రజాకార్ల రాక్షసత్వ పాలనపై తెలంగాణ ప్రజలు చేసిన పోరాటాల చరిత్రను అద్భుతంగా తెరపై చూపించారు. నిజాం పాలన నుండి తెలంగాణ ప్రజలకు విమోచన కల్పించి మనమంతా స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ చేసిన క్రుషి మరువలేనిది. ఈ వాస్తవాలను నేటి తెలంగాణ ప్రజలకు తెలియజేయాలనే మంచి ఉద్దేశంతో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని అవరోధాలు కల్పించినా వాటిని అధిగమించి సినిమాను అత్యద్భుతంగా తీసి ప్రజలకు చూపిస్తున్న దర్శక, నిర్మాతలు యాట సత్యనారాయణ, గూడూరు నారాయణరెడ్డిలకు నిజాంగా హ్యాట్సాఫ్.. చాకలి



ఐలమ్మ చేసిన పోరాటాలను కళ్లారా చూపించాం. పరకాల, గుండ్రాంపల్లి వంటి గ్రామాల ప్రజల పోరాట స్ఫూర్తిని ఈ సినిమాలో చూపించారు.కశ్మీర్ ఫైల్స్ సినిమాను చూశాక ‘రజాకార్’ లాంటి సినిమా తీయాలనే ఆలోచనను నిర్మాత గూడూరు నారాయణరెడ్డితో నేను పంచుకున్నా. అనుకున్నదే తడువుగా దర్శకుడు యాట సత్యానారాయణతో స్క్రిప్టును పూర్తి చేయించి ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ఈ సినిమాను నిర్మించడం చాలా గ్రేట్. సినిమా నిర్మాణం సమయంలో, ఆ తరువాత సినిమా విడుదల సమయంలో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆర్ధికంగా ఇబ్బందులు పడ్డా వాటిని దాటుకుంటూ ఈ సినిమాను ప్రజలకు చేరవేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. ఖాసీంరజ్వీ, రాజిరెడ్డి, సర్దార్ పటేల్ పాత్రల్లో నటించారనే దానికంటే జీవించారని చెప్పొచ్చు. అందుకే మనస్ఫూర్తిగా సినిమా యూనిట్ సభ్యులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నా. పేరుకోసమో, డబ్బు కోసమో కాకుండా వాస్తవాలను, తెలంగాణలో నాడు ప్రజలు పడ్డ గోసను, ఆనాటి చరిత్రను తెలియజేయాలనే ఉద్దేశంతో కష్టాలను ఓర్చి సినిమాను నిర్మించిన దర్శక, నిర్మాతలకు నా ప్రత్యేక అభినందనల.దురద్రుష్టవశాత్తు కొన్ని మీడియా సంస్థలు, కొందరు సినిమా డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమాను ప్రోత్సహించడం లేదు. సినిమా థియేటర్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టేందుకు యత్నిస్తున్నారు. దయచేసి వీటిని వెంటనే చెక్ పెట్టి ఇలాంటి సందేశాత్మక సినిమాల ప్రదర్శనకు అనుమతించాలి. ప్రజలు చూసేలా వీలు కలిగించాలి.బాధాకరమేందంటే,ఒక మత వ్యాప్తి కోసం నిజాం, రజాకార్ ఎన్ని అరాచకాలు చేశారో కళ్లారా చూసిన తరువాత కూడా కాంగ్రెస్ పాలకులు ఇంకా ముస్లిం రిజర్వేషన్లను అమలు చేస్తాననడం సిగ్గు చేటు అందుకే మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేయాలన్నదే మా అభిమాతం. కొందరు కుహానా లౌకిక వాదులు, నిజాం సమాధి ఎదుట మోకరిల్లిన కేసీఆర్, ఒవైసీ వంటి నేతలందరికీ ఈ సినిమా చూపించాలి. ఎందుకంటే నిజాం చేసిన అరాచకాలను, రజాకార్ రాక్షసత్వం వాళ్లకు తెలియాలి. ఏ నోటితో నిజాంను కేసీఆర్ పొగిడారో ఈ సినిమా చూసిన ఆ నోటితో సినిమా గురించి అభిప్రాయాలను ట్వీట్ చేయాలని కోరుకుంటున్నా.
ఇది బీజేపీ కార్యకర్తలు చూడాల్సిన సినిమా కాదు తెలంగాణ చరిత్ర తెలుసుకోవాలనుకునే వాళ్లు, మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాల్సిన సినిమా.
ప్రత్యేకించి యువతకు నేను విజప్తి చేస్తున్నాఈ సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలి. సినిమా చూసిన తరువాత ట్వీట్ చేయాలి

# ఓటర్ల కోసం కొత్త మొబైల్ యాప్ లాంచ్ చేసిన ఎన్నికల కమీషన్

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా ఎన్నికల హడవుడి మొదలైంది. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీల్లో టెన్షన్ వాతావరణం కనబడుతోంది.
ఏ నియోజక వర్గం నుంచి ఎవరెవరు పోటీ చేస్తున్నారని జనాలు తీవ్రంగా చర్చించు కుంటున్నారు. ఈ నేపథ్యం లోనే తమ నియోజక వర్గంలో పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులకు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ ఓ కొత్త మొబైల్ యాప్ ను తీసుకు వచ్చింది.అభ్యర్థుల ప్రొఫైల్ తో పాటు అతడు/ఆమెపై ఉన్న వివిధ కేసులు, నేర చరిత్ర వివరాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు.వాస్తవానికి లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే ఆయన ఈ యాప్ ను విడుదల చేశారు. ‘నో యువర్ క్యాండిడేట్ కేవైసీ పేరుతో ఈ యాప్ ప్రస్తుతం గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉంది.ఆండ్రాయిడ్ వినియోగదారులతో పాటు ఐఓఎస్ వినియోగదారులకు ఈ యాప్ ను అందుబాటు లోకి తీసుకొచ్చినట్లు రాజీవ్ కుమార్ తెలిపారు.
ప్రతీ ఓటరుకు తన నియోజక వర్గంలో పోటీ పడుతున్న అభ్యర్థుల గురించి తెలుసుకునే హక్కు ఉందని ఆయన అన్నారు.అభ్యర్థుల నేర చరిత్ర వివరాలు తెలుసుకుంటే ఎవరికి ఓటేయాలనే దానిపై ఓటర్ కు స్పష్టత వస్తుందని, సరైన అభ్యర్థిని ఎన్నుకునే వెసులుబాటు ఓటర్లకు కలుగుతుందని ఆయన స్పష్టం చేశారు..




# అదానీకి కొత్త చిక్కులు.. లంచం కేసులో అమెరికా దర్యాప్తు వేగవంతం

**న్యూఢిల్లీ :** హిండెన్‌బర్గ్ రిసెర్చ్ దెబ్బ నుంచి కోలుకుంటున్న అదానీ గ్రూప్‌పై మరో పిడుగు పడింది. అదానీ గ్రూప్, దాని అధినేత గౌతమ్ అదానీపై లంచం ఆరోపణల దర్యాప్తును అమెరికా వేగవంతం చేసింది. అదానీ గ్రూప్ లేదా గౌతమ్ అదానీ సహా గ్రూప్‌లోని ఆయా సంస్థల ఉన్నత వర్గాలు.. ఓ ఎనర్జీ ప్రాజెక్ట్‌కు సహకరించాలని భారతీయ అధికారులకు ముడుపులు చెల్లించడంలో భాగమయ్యారా? అన్న కోణంలో అగ్రరాజ్య ప్రాసిక్యూటర్లు విచారణ జరుపుతున్నారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ అటార్నీ కార్యాలయం, వాషింగ్టన్‌లోని ఫ్రాడ్ యూనిట్.. ఈ దర్యాప్తును చేస్తున్నది. కాగా, దేశీయ రెన్యువబుల్ ఎనర్జీ కంపెనీ అజూర్ పవర్ గ్లోబల్‌పైనా ఇన్వెస్టిగేషన్ వర్గాలు ఓ కన్నేశాయి.ఇక్కడైతే



తేలలేదు..అదానీ గ్రూప్ అక్రమాలపై హిండెన్‌బర్గ్ రిసెర్చ్ రిపోర్టులో వచ్చిన ఆరో పణలు నిజమేనని ఇప్పటిదాకా దేశీయ దర్యాప్తుల్లోనైతే తేలలేదు. అటు సుప్రీం కోర్టు, ఇటు మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. వేర్వేరుగా ఈ వ్యవహారంపై దర్యాప్తులు చేపట్టిన సంగతి విదితమే. మరోవైపు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు అండదండలు కూడా అదానీ గ్రూప్‌కున్నాయని, అందుకే అక్రమాలేవీ బయ టకు రావడం లేదన్న వాదనలూ వినిపిస్తున్నాయి. అదానీ డీల్స్ వెనుక మోదీ కూడా ఉన్నారన్న ఆరోపణలు అప్పట్లో బలంగా వచ్చినది తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాలో అదానీపై దర్యాప్తు వేగవంతం కావడంతో అక్కడైనా అసలు విషయాలు వెలుగులోకి వస్తాయా? అన్నది ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది.మాకేం తెలియదు: అదానీ గ్రూప్ మరోవైపు ఈ దర్యాప్తునకు సంబంధించి తెలిపింది.

# 2034 నాటికి ట్రిలియన్ డాలర్లకు రియల్టీ: క్రెడాయ్

**న్యూఢిల్లీ :** దేశీయ రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోతున్నది. 2034 నాటికి దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని రియల్‌ఎస్టేట్ బాడీ క్రెడాయ్ అంచనావేస్తున్నది. ఇదే క్రమంలో 2047 నాటికి 5.17 ట్రిలియన్ డాలర్లను అధిగమించనున్నదని పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్ సైజు రూ.24 లక్షల కోట్లు(300 బిలియన్ డాలర్లు)గా ఉన్నదని తెలిపింది. వీటిలో రెసిడెన్షియల్ మార్కెట్ రేషియో 80 శాతం



# స్టేడియంలో 'బాబర్.. బాబర్' అంటూ అభిమానుల అరుపులు..

## అలా అరిచి అవమానించద్దన్న పాక్ స్పిన్నర్



పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) లో పెషావర్ జల్మీ తరఫున ఆడుతున్న ఆ దేశ జాతీయ జట్టు మాజీ సారథి బాబర్ ఆజమ్‌కు అక్కడ ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. అయితే అతడిమీద అభిమానం ఇతరుల మీద దురభిమానానికి దారితీస్తోంది. తాజాగా ఇటువంటి ఘటనే ఒకటి జరిగింది. పీఎస్ఎల్ 2024లో భాగంగా పెషావర్ జల్మీ ఇస్లామాబాద్ యునైటెడ్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో బాబర్ అభిమానులు కొందరు.. ఇస్లామాబాద్ ప్లేయర్ ఇమాద్ వసీంను లక్ష్యంగా చేసుకుని 'బాబర్.. బాబర్' అని అరిచారు. ఇలా అరవడం తప్పని, ఆటగాళ్లు ఒక్కోసారి వీటికి చాలా బాధపడుతారని ఇస్లామాబాద్ సారథి షాదాబ్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శనివారం (మార్చి 16) పెషావర్ ఇస్లామాబాద్ మ్యాచ్ సందర్భంగా బౌండరీ లైన్ వద్ద ఉన్న ఇమాద్ వసీంను చూసిన బాబర్ ఫ్యాన్స్.. అతడిని చూస్తూ 'బాబర్.. బాబర్' అని బిగ్గరగా అరిచారు. అప్పుడు ఇమాద్ వారిని వారించకుండా ఇంకా అరవండని ఎంకరేజ్ చేశాడు. ఈ వివాదంపై మ్యాచ్ ముగిశాక నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో షాదాబ్ ఖాన్ స్పందించాడు. 'కచ్చితంగా ఇలాంటివి జరిగినప్పుడు చాలా బాధగా ఉంటుంది. పాకిస్తాన్ తరఫున చాలాకాలంగా ఆడుతూ మ్యాచ్ విజయాలలో భాగస్వామిగా ఉన్న ఓ క్రికెటర్‌పై ఇలా ప్రవర్తించకూడదు. అప్పుడు ఆ క్రికెటర్లు కూడా ఇన్నాళ్లుగా నా దేశం కోసం క్రికెట్ ఆడుతున్నా నన్ను వీళ్లంతా ఇలా ట్రీట్ చేస్తున్నారు అని అనుకుంటాడు. ఇది కరెక్ట్ కాదు..' అని వ్యాఖ్యానించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. పెషావర్ జెల్మీ నిర్దేశించిన 186 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలోనే ఛేదించిన ఇస్లామాబాద్.. ఫైనల్‌లో ఈ నెల 18న ముల్తాన్ సుల్తాన్స్‌తో ఆడనుంది. కాగా బాబర్ ఇమాద్‌ల మధ్య విభేదాలు ఇప్పటివి కావు.

ఈ ఇద్దరూ కలిసి కరాచీ కింగ్స్‌కు ఆడారు. 2023లో బాబర్.. కరాచీని వీడినప్పుడు ఇమాద్ బాబర్‌ను ఉద్దేశించి అసలు అతడు తన సొంత రికార్డుల కోసం టీమ్ కోసం ఏమీ చేయలేదంటూ వ్యాఖ్యానించాడు. అంతేగాక గతేడాది వన్డే వరల్డ్ కప్ ముగిసిన తర్వాత కూడా పాక్ ఓటములకు పరోక్షంగా బాబర్‌ను కారణంగా చూపాడు. దీంతో అప్పట్నుంచి ఈ ఇద్దరి మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా ఉన్నాయని పాక్ క్రికెట్‌లో జోరుగా చర్చ సాగుతోంది. తాజా ఘటన దానికి కొనసాగింపు అని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# దిగ్గజాల వల్ల కానిది మంధానకు సాధ్యమయ్యేనా..?

## ఆర్సీబీకి ట్రోఫీ అందేనా..?




రాహుల్ ద్రావిడ్, అనిల్ కుంబ్లే, డానియల్ వెటోరీ, ఏబీ డివిలియర్స్, విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్.. ఆధునిక క్రికెట్‌లో వీళ్లందరూ దిగ్గజ క్రికెటర్లే. ఈ అందరికీ సారూప్యత కూడా ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో వీళ్లంతా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)కి ప్రాతినిథ్యం వహించడంతో పాటు సారథిగా కూడా చేసినవాళ్లే. ఐపీఎల్ ప్రారంభమైనప్పటినుంచీ ఈ లీగ్‌లో ఉన్న ఆర్సీబీ.. పదహారేండ్లుగా ట్రోఫీ కోసం పడరాని పాట్లు పడుతోంది. పలుమార్లు ఫైనల్ చేరినా ఆ జట్టు మాత్రం ఇంతవరకూ కప్పును ముద్దాడలేదు. మరి పురుషుల వల్ల కానిది మహిళల టీమ్ వల్ల అవుతుందా..? స్మృతి మంధాన సారథ్యంలోని ఆర్సీబీ.. ఆ జట్టు తలరాతను మారుస్తుందా..?ఆ ముగ్గురూ ఫెయిల్..ఐపీఎల్‌లో అత్యంత జనాధరణ కలిగిన జట్టుగా ఉన్న ఆర్సీబీ ఇప్పటివరకు మూడుసార్లు ఫైనల్ చేరింది. గతంలో అనిల్ కుంబ్లే (2009లో), డానియల్ వెటోరీ (2011లో), విరాట్ కోహ్లీ (2016లో)లు ఫైనల్‌కు చేర్చారు. కానీ తుది మెట్టుపై ఆర్సీబీ తడబడింది. 2009లో నాటి డెక్కన్ ఛార్జర్స్.. హైదరాబాద్‌పై ఆరుపరుగుల తేడాతోనే ఓడిపోయింది. 2011లో చెన్నై చేతిలో 58 పరుగుల తేడాతో ట్రోఫీని కోల్పోవాల్సి వచ్చింది. 2016లో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉండగా.. డేవిడ్ వార్నర్ సారథ్యంలోని సన్ రైజర్స్ హైదరాబాద్.. 8 పరుగుల తేడాతో ట్రోఫీని ఎగురేసుకుపోవడంతో ఆ జట్టుకు మరోసారి నిరాశతప్పలేదు. ఆ తర్వాత ఆర్సీబీ.. మరోసారి ఫైనల్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఆర్సీబీ ఫైనల్‌కు చేరడం ఇదే ప్రథమం.

మళ్లీ 'డీసీ'నే..ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ ఫైనల్ (2009)లో ఓడినప్పుడు అప్పుడు ఓడించిన జట్టు డీసీ (డెక్కన్ ఛార్జర్స్). ఇప్పుడు ఆ జట్టు మళ్లీ డీసీతోనే పోరాడాల్సి ఉంది. కానీ ఇప్పుడు డీసీ అంటే ఢిల్లీ క్యాపిటల్స్. ఈ సెంటిమెంట్ వర్కవుట్ అయితే ఆర్సీబీకి కప్పు గోవిందా.. అని బెంగళూరు అభిమానులు ఆందోళన చెందుతున్నారు.మంధాన అండ్ కో. ఏం చేసేనో..?డబ్ల్యూపీఎల్ రెండో సీజన్‌లో ఆర్సీబీ.. పడుతూ లేస్తూ ఫైనల్‌కు చేరింది. లీగ్ దశలో 8 మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టు.. నాలుగింట్లో గెలిచి నాలుగు ఓడింది. కీలకమైన ఎలిమినేటర్ పోరులో బ్యాటింగ్‌లో తక్కువ స్కోరే చేసినా బౌలింగ్‌లో మాత్రం అద్భుతంగా రాణించి ఫైనల్‌కు అడుగుపెట్టింది. ఆ జట్టు ఆల్‌రౌండర్ ఎల్లీస్ పెర్రీపై అతిగా ఆశపడుతోంది. బ్యాటింగ్‌లో మంధాన, డెవిన్, పెర్రీ, రిచా ఘోష్, జార్జియా వర్హెమ్‌లు ఆ జట్టుకు కీలకం. బౌలింగ్‌లో రేణుకా ఠాకూర్, శ్రేయాంక పాటిల్, సోఫీ మొలినెక్స్ తో పాటు ఆశా శోభనలు ఢిల్లీని కట్టడిచేయగలిగితే ఆ జట్టు తొలి ట్రోఫీని ముద్దాడటం పెద్ద కష్టమేమీ కాదు. మరి బెంగళూరు బాబులు సాధించలేని ట్రోఫీని భామలు దక్కించుకుంటారో లేదో చూడాలంటే మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే..!

# వరల్డ్ కప్ ఫైనల్లో అందుకే ఓడాం..

## 'స్లో పిచ్' ఆలోచన వాళ్లదే..!



సొంతగడ్డపై వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టు ఆఖరి మెట్టుపై తడబడింది. 12 ఏండ్ల తర్వాత స్వదేశంలో కప్ కొడుతుందనుకుంటే రోహిత్ సేన అనూహ్యంగా చతికిలపడింది. వాంఖడేలో జరిగిన ఫైనల్లో భారత జట్టు ఓటమిని ఇప్పటికీ ఫ్యాన్స్ మర్చిపోలేకపోతున్నారు. 'స్లో పిచ్‌ను తయారుచేసి కప్పు పోగొట్టారు?' అని క్యూరేటర్‌పై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా టైటిల్ పోరులో రోహిత్ సేన ఓటమిపై మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ సంచలన కామెంట్స్ చేశాడు.

టీమిండియా ఓటమికి కెప్టెన్ రోహిత్, కోచ్ రాహుల్ ద్రవిడ్‌లే కారణమని కైఫ్ కుండబద్దలు కొట్టాడు. 'ఫైనల్‌కు ప్రతి మూడు రోజుల ముందు రోహిత్, ద్రవిడ్‌లు పిచ్‌ను పరిశీలించారు. గంటకు పైగా పిచ్‌ను చూస్తుండిపోయారు. అయితే.. పిచ్ రంగు మారడం నేను గమనించాను. పిచ్‌పై అసలు నీళ్లు పోయలేదు. దాంతో, గడ్డి కొంచెం కూడా కనిపించలేదు.ఆస్ట్రేలియా స్లో ట్రాక్ ఇద్దామని వాళ్లిద్దరూ భావించారు. అదే నిజం.

వాంఖడే పిచ్ అలా ఉండడాన్ని అభి మానులు నమ్మలేకపోయారు. కమిన్స్, స్టార్క్‌లను దృష్టిలో పెట్టుకొని స్లో పిచ్ రూపొందించారు. అసలు.. రోహిత్, ద్రవిడ్‌లు పిచ్‌ను సరిగ్గా అంచనా వేయలేకపోయారు. టీమిండియా కప్ గెలవకపోవడానికి కారణం వాళ్లే' అని కైఫ్ వెల్లడించాడు.ధోనీ సారథ్యంలో..నిరుడు జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియా 10 విజయాలతో ప్రత్యర్థులను భయపెట్టింది. కానీ, ఫైనల్లో మాత్రం సాధారణ జట్టులా ఆస్ట్రేలియాకు తలవంచింది. భారత టాపార్డర్ విఫలమైన చోట ట్రావిస్ హెడ్ సూపర్ సెంచరీతో చెలరేగి ఆసీస్‌కు ఆరో ట్రోఫీ అందించాడు. టీమిండియా 11 ఏండ్లుగా ఐసీసీ ట్రోఫీ కోసం నిరీక్షిస్తోంది. ధోనీ సారథ్యంలో చాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన టీమిండియా ఆ తర్వాత ఒక్క ట్రోఫీ గెలవలేదు.

# ముంబైకి భారీ షాక్.. ఐపీఎల్‌కు స్టార్ పేసర్ దూరమయ్యేనా..?



ఐపీఎల్ 17వ సీజన్‌కు ముందే పలు ఫ్రాంచైజీలకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ పేసర్లు లుంగీ ఎంగ్డి, బ్యాటర్ హ్యారీ బ్రూక్‌లు టోర్నీకి దూరమయ్యారు. తాజాగా ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ దిల్షాన్ మధుశనక గాయపడ్డాడు. శ్రీలంక ప్రధాన పేసర్ అయిన మధుశనక ఎడమ కాలి కండరాల నొప్పి కారణంగా బంగ్లాదేశ్‌తో మూడో వన్డేకు స్పీడ్‌స్టర్ కోలుకునేందుకు రెండు వారాలపైనే పట్టనుంది. దాంతో మధుషనక ఐపీఎల్ తొలి విడతలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చు. మధుషనక గాయంపై లంక బోర్డు శనివారం ప్రకటన విడుదల చేసింది. 'బంగ్లాదేశ్‌తో రెండో వన్డేలో మధుషనక తొడకండరాల గాయంతో మైదానం వీడాడు. అతడు సిరీస్‌లో ఇకపై ఆడడు.

# ఇమాద్ వసీం ఊచకోత..

## పీఎస్ఎల్ ఫైనల్లో ఇస్లామాబాద్



పాకిస్థాన్ సూపర్ లీగ్ 9వ సీజన్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఉత్కంఠ రేపిన ఎలిమినేటర్ 2లో పెషావర్ జల్మీఇస్లామాబాద్ జట్టు అద్భుత విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఇమాద్ వసీం(59 నాటౌట్: 40 బంతుల్లో 9 ఫోర్లు) అజేయ హాఫ్ సెంచరీతో ఇస్లామాబాద్‌ను గెలిపించాడు. భారీ ఛేదనలో ఒకదశలో ఓటమి అంచున నిలిచిన ఇస్లామాబాద్‌ను హైదర్ అలీ(52 నాటౌట్)తో కలిసి విజయ తీరాలకు చేర్చాడు. పెషావర్ బౌలర్లను ఉతికారేసిన ఇమద్, అలీలు జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లారు. ముల్తాన్ సుల్తాన్స్‌తో మార్చి 18 సోమవారం జరిగే టైటిల్ పోరులో ఇస్లామాబాద్ తలపడనుంది. కరాచీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బాబర్ సేన భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ సయీం ఆయూబ్(78), మహ్మద్ హ్యారిస్(40)లు చెలరేగడంతో నిర్ణీత ఓవర్లలో 185 రన్స్ కొట్టింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన షాదాబ్ ఖాన్ బృందం ఆదిలోనే పీకల్లోతు కష్టాల్లో పడింది. పెషావర్ బౌలర్ల ధాటికి 91 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. దాంతో, ఆ జట్టు ఓటమి ఖాయమనుకున్నారంతా. కానీ, ఇమాద్ పట్టువదలని యోధుడిలా పోరాడాడు. ఆజం ఖాన్(22) ఔటైనా హైదర్ అలీ(52 నాటౌట్)తో కలిసి చివరి దాకా నిలబడ్డాడు. 18 ఓవర్‌లో ఆఖరి బంతికి బౌండరీతో ఇస్లామాబాద్‌ను గెలిపించాడు.

# హైదరాబాద్‌లో వరల్డ్ కప్ హీరో..

## ఆరెంజ్ ఆర్మీ స్టార్ల ఎంట్రీ అదిరిందిపో



ప్రపంచ క్రికెట్‌లో ఎంతో పాపులర్ అయిన ఐపీఎల్ కొత్త సీజన్ కోసం స్టార్ క్రికెటర్లు భారత్‌కు విచ్చేస్తున్నారు. విదేశీ ఆటగాళ్లంతా ఒక్కరొక్కరుగా తమ ఫ్రాంచైజీ హోటల్‌లో అడుగుపెడుతున్నారు. ఆదివారం ఉదయం సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ట్రావిస్ హెడ్‌కూడా హైదరాబాద్ చేరుకున్నాడు. వరల్డ్ కప్ హీరోకు హోటల్‌లో ఘన స్వాగతం లభించింది. మాజీ కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్, హెడ్‌కోచ్ డానియల్ వెటోరీ, హెన్రిచ్ క్లాసెన్‌లు సైతం ఆరెంజ్ ఆర్మీ క్యాంప్‌లో చేరారు. దాంతో, హైదరాబాద్ జట్టు ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉంది.సూపర్ సెంచరీతో..భారత్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్ కప్‌లో హెడ్ దంచికొట్టాడు. వాంఖడేలో టీమిండియాతో జరిగిన ఫైనల్లో సూపర్ సెంచరీతో ఆస్ట్రేలియాను గెలిపించాడు. అంతకుముందు డబ్ల్యూటీసీ ఫైనల్లోనూ హెడ్ రోహిత్ సేనపై శతకంతో కదం తొక్కాడు. విధ్వంసక ఇన్నింగ్స్‌లతో శుభారంభాలు ఇచ్చే ఈ స్టార్ ఓపెనర్‌ను హైదరాబాద్ కొనేసింది. నిరుడు దుబాయ్‌లో జరిగిన వేలంలో రూ.6.8 కోట్లకు సొంతం చేసుకుంది.అతడితో పాటు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా భారీ ధరతో ఆరెంజ్ ఆర్మీ దక్కించుకుంది. ఈ ఇద్దరూ హైదరాబాద్ రాత మారుస్తారని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం భావిస్తోంది. 2016లో చాంపియన్‌గా నిలిచిన హైదరాబాద్ ఆ తర్వాత నిరాశపరిచింది. 16వ సీజన్‌లో అయితే.. మరీ దారుణమైన ఆటతో అట్టడుగును నిలిచింది.దాంతో, బ్రియాన్ లారాపై వేటు వేసి కోచ్‌గా సక్సెస్ అయిన వెటోరీకి హెడ్‌కోచ్ బాధ్యతలు అప్పగించించి. కొత్త కోచ్, కొత్త కెప్టెన్ ఆధ్వర్యంలో కప్పు కొట్టాలని హైదరాబాద్ జట్టు పట్టుదలతో ఉంది. 17వ సీజన్ తొలి మ్యాచ్‌లో కమిన్స్ సేన మార్చి 23న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది.

# వాకింగ్‌లో అత్యుత్తమ టైమింగ్.. భారత అథ్లెట్‌కు ఒలింపిక్స్ బెర్త్



అథ్లెటిక్స్‌లో భారత్ ఖాతాలో మరో ఒలింపిక్స్ బెర్తు చేరింది. యువ వాకర్ రామ్ బబూ ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు దక్కించుకున్నాడు. స్లోవేకియాలో జరిగిన 20 కిలోమీటర్ల రేసు క్వాలిఫికేషన్‌లో రామ్ అత్యుతమ టైమింగ్ నమోదు చేశాడు. అతడు 1:20:00 సమయంలో ఫినిషింగ్ లైన్ చేరుకొని విశ్వ క్రీడలకు అర్హత సాధించాడు. ఈ పోటీలో పెరూకు చెందిన సీజర్ రోడ్రిగ్స్, ఈక్వెడార్ అథ్లెట్ బ్రియాన్ పింటాడోలు తొలి రెండు స్థానాల్లో నిలిచారు.ఇక మహిళల విభాగంలో ప్రియాంక గోస్వామి.. ఒక్కరే క్వాడ్రెన్నియల్ ఎక్స్‌ట్రావగంజాలో క్వాలిఫై అయింది. అయితే.. వ్యక్తిగత ట్రాక్ పోటీలకు ముగ్గురిని మాత్రమే ఒలింపిక్స్‌కు పంపాల్సి ఉంటుంది. దాంతో, ఎవరిని ఎంపిక చేయాలనేది భారత అథ్లెటిక్ సమాఖ్య నిర్ణయించనుంది.

ప్యారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లే అథ్లెట్ల తుది జాబితాను జూన్‌లో ప్రకటిస్తామని చీఫ్ అథ్లెటిక్స్ కోచ్ రాధాకృష్ణన్ నాయర్ వెల్లడించాడు.పేద కుటుంబానికి చెందిన రామ్ చైనాలో నిరుడు జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకంతో మెరిశాడు. 35 కిలోమీటర్ల నడకలో 1:20:10 టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కంచు మోత మోగించాడు. ఈ పోటీల్లో పతకం గెలిచిన మొదటి ఒక భారత అథ్లెట్‌గా రామ్ చరిత్ర సృష్టించాడు. మొదట్లో మారథాన్ రన్నర్ అయిన రామ్ 10 వేల, 5వేల పరుగుల పాల్గొన్నాడు. అయితే.. కాళ్ల నొప్పుల కారణంగా స్థానిక కోచ్ ప్రమోద్ యాదవ్ సలహాతో వాకర్‌గా మారాడు.

# కింగ్ కోహ్లీ ఆగయా..

## సంబురాల్లో ఆర్సీబీ అభిమానులు



భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ 17వ సీజన్ కోసం స్వదేశం వచ్చేశాడు. పితృత్వ సెలవుల కారణంగా ఇన్నిరోజులు లండన్‌లోనే ఉండిపోయిన విరాట్ భారత గడ్డపై అడుగుపెట్టాడు. కింగ్ కోహ్లీ ఆదివారం ముంబై ఎయిర్‌పోర్టులో కెమెరా కంట పడ్డాడు. ఈ స్టార్ ఆటగాడు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 'అన్‌బాక్స్'ఈవెంట్‌తో ఫ్యాన్స్ ముందుకు రానున్నాడు. ఈసారి మార్చి 19వ తేదీన ఈ కార్యక్రమం జరుగనుంది.దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టిన కోహ్లీ స్వదేశంలో జరిగిన ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి భార్య అనుష్క శర్మ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో లండన్‌లోనే ఉన్నాడు. విరుష్క జంట తమకు పుట్టిన మగబిడ్డకు 'అకాయ్' అని పేరు పెట్టింది. పితృత్వ సెలవుల అనంతరం విరాట్ మళ్లీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు.తొలి పోరు చెపాక్‌లోఐపీఎల్ ఫేవరెట్ జట్లలో ఒకటైన ఆర్సీబీ ఇప్పటివరకూ ఒక్కసారి విజేతగా నిలవలేదు. మూడుసార్లు ఫైనల్ చేరినా ఆఖరి మెట్టుపై బోల్తా పడింది.

# అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించాలి

**వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదు**
**ప్రజాగళం సభలో ప్రధాని నరేంద్ర మోడీ ఘాటు విమర్శలు**
**వికసిత భారత్ మాత్రమే కాదు..వికసిత ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం**
**కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావాలి**
**ప్రధాని నరేంద్ర మోడీ**
**ప్రజాగళం సభకు ఉప్పెనలా తరలివచ్చిన ప్రజలు**

**చిలకలూరిపేట నుంచి ప్రత్యేక ప్రతినిధి :** ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు కురిపించారు. ఏపీ రాష్ట్ర వికాసం కోసం పవన్, చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని కొనియాడారు. అంతకుముందు వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఘాటు విమర్శలు చేశారు. అవినీతి ప్రభుత్వాన్ని ఏపీ ప్రజలు పెకిలించాలని, వైసీపీ పాలనలో ఏపీ అప్పుల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావాలి. ఈసారి 400ం సీట్లు కావాలి. అందుకు నా ఆంధ్రా కుటుంబ సభ్యులు కూడా కృషి చేయాలి. అప్పుడే వికసిత భారత్‌తో పాటు, వికసిత ఆంధ్రప్రదేశ్ కూడా సాధ్యమవుతుంది" అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో బొప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.
'నా ఆంధ్రా కుటుంబ సభ్యులకు నమస్కారాలు.. కోటప్ప కొండ దగ్గర బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల ఆశీర్వాదం లభిస్తున్నట్లు భావిస్తున్నా. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి దృఢమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఈసారి ఎన్నికల ఫలితాలు జూన్4న రాబోతున్నాయి. ఈసారి ఎన్డీయే కూటమికి 400 పైచిలుకు సీట్లు రావాలి. అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను చూడాలనుకుంటే ఎన్డీయేకు 400ం సీట్లు వచ్చేలా



మీరు కృషి చేయాలి. ఎన్డీయే కూటమికి ప్రాంతీయ భావాలతోపాటు, జాతీయ భావాలను కలుపుకొని ముందుకు వెళ్తుంది. ఈ కూటమిలో చేరే భాగస్వాముల సంఖ్య పెరిగితే బలం పెరుగుతుంది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఇద్దరూ చాలా కాలం పాటు ఆంధ్రరాష్ట్ర వికాసానికి చేసిన కృషిని గుర్తించాలి. ఎన్డీయే కూటమి లక్ష్యం వికసిత భారతదేశం. ఏపీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉండాలి. అప్పుడే వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం. ఎన్డీయే సర్కారులో ప్రతిఒక్కరూ పేదల కోసం పనిచేస్తారు. ఏపీ ఆవాస్ యోజన కింద 10 లక్షల ఇళ్లు ఇచ్చాం. జలజీవన్ మిషన్ కింద కోటి ఇళ్లకు తాగునీరు అందించాం. కిసాన్ సమ్మాన్ నిధితో పల్నాడు ప్రజలకు రూ.700 కోట్లు ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్‌తో ఏపీలో 1.25 కోట్ల మందికి లబ్ధి జరిగింది. విజయనగరం జిల్లాలో జాతీయ గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. విశాఖలో ఐఐఎం, ఐఐఈ, తిరుపతిలో ఐఐటీ, ఐసర్, మంగళగిరిలో ఎయిమ్స్ నిర్మించాం. పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ యువత కోసం అనేక జాతీయ విద్యాసంస్థలు నెలకొల్పాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి స్థాపించాం. వచ్చే ఐదేళ్లూ డబుల్ ఇంజిన్ సర్కారుకే అవకాశం ఇవ్వండి. ఏపీలో నీలి విప్లవానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. మహిళలు, యువతకు కొత్త అవకాశాల సృష్టికి ప్రణాళికలు ఏర్పడుతాయి. ఇండియా కూటమిలోని పార్టీలు పరస్పరం విరుద్ధంగా మాట్లాడుతుంటాయి. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ కూటమి పరస్పరం పోటీ పడతాయి. ఢిల్లీలో మాత్రం కలిసిపోతాయి. కాంగ్రెస్ ఇండియా కూటమి మిత్రులను వాడుకుని వదిలేస్తుంది. ఇండియా కూటమి అవసరాల కోసం ఏర్పాటైన స్వార్థపరుల బృందం. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) శత జయంతి సందర్భంగా రూ.100 వెండి నాణెం విడుదల చేశాం. రాముడు, కృష్ణుడిని ఎన్టీఆర్ తెలుగు సమాజంలో సజీవంగా ఉంచారు. ఆయన పోషించిన రాముడు, కృష్ణుడి పాత్రలు అజరామరం. తెలుగు వారికి కాంగ్రెస్ చేసిన అవమానంతోనే టీడీపీ పుట్టింది. తెలుగువారి ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు ఎన్డీయే ప్రభుత్వం 'భారత రత్న' ఇచ్చి గౌరవించిందన్నారు. రాష్ట్రంలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడాలి : ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు రెండు సంకల్పాలు తీసుకోవాలి. ఒకటి కేంద్రంలో ఎన్డీయే సర్కారును స్థాపించటం, రెండోది. రాష్ట్రంలో అవినీతి వైసీపీ సర్కారుకు చరమగీతం పాడటం. రాష్ట్రంలోని మంత్రులు అవినీతి, అక్రమాల్లో ఒకరికొకరు పోటీపడుతున్నారు. ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడింది. దేశంతో పాటు, ఏపీ అభివృద్ధి కాంక్షిస్తే అందరూ ముందుకొచ్చి ఎన్డీయేకు ఓటేయాలి. రాబోయే ఐదేళ్లు చాలా కీలకం. ఎన్డీయేతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం. జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదు. రెండు ఒక్కటే. ప్రభుత్వ వ్యతిరేకత ఓటును చీల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. రెండు పార్టీల పన్నాగాన్ని గుర్తించి ఎన్డీయేకు ఓటు వేయండని నరేంద్ర మోడీ విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల్లో గెలుపు ఎన్డీయేదే

**మా జెండాలు వేరు కావచ్చు..కానీ అజెండా ప్రజా సంక్షేమమే**
**మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు**
**రాష్ట్రాన్ని కాపాడుకోవాలి..ప్రజలు గెలవాలి**
**ఏపీలో 25 ఎంపీ సీట్లు గెలిపించే బాధ్యత మీదే**
**టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు**

**చిలకలూరిపేట నుంచి ప్రధాన ప్రతినిధి :** టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో బొప్పూడిలో నిర్వహించిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మూడు ముక్కలాటతో అమారవతిని, రాష్ట్రాన్ని జగన్ భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని ఈ ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందని, సహజ వనరులను దోచేసిందని ఆరోపించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ పేరుతో జగన్ దోచేశారని మండిపడ్డారు. గంజాయి, అశాంతితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. జగన్ రక్తదాహానికి చిన్నాన్న చనిపోయాడని ఆరోపించారు. ఇద్దరు చెల్లెళు రోడ్డెక్కి మరీ జగన్‌కు ఓటు వేయొద్దని చెప్తున్నారంటే.. ఏపీ ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఐదేళ్లలో విధ్వంస, అహంకార పాలనతో ప్రజల జీవితాలు నాశనం అయ్యాయన్నారు. జగన్ సర్కార్ పెట్టుబడులను తరిమేసిందని పేర్కొన్న చంద్రబాబు ఐదేళ్లలో రోడ్లు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి, అసలు అభివృద్ధే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏపీ చాలా ఇబ్బందుల్లో ఉందని, కలెక్టరేట్ ఆఫీసు, రైతు బజార్ బిల్డింగ్ లాంటివి కూడా తనఖా పెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం లాంటి ఆంధ్ర రాష్ట్రాన్ని జగన్ చీకటిమయం చేశారని, గతంలో ఎప్పుడూ లేని విధంగా అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేశారని విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించిన వారిని అణచివేశారు. మనం రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, ప్రజలు గెలవాలని, మన బిడ్డలు వెలగాలని, అందుకే ఈ పొత్తు పెట్టుకున్నామని చంద్రబాబు వివరణ ఇచ్చారు. దేశంలో ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయన్న ఆయన ఏపీలో 25 ఎంపీ సీట్లు గెలిపించే బాధ్యత మీదేనని ప్రజల్ని



కోరారు. రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలని చెప్పుకొచ్చారు.
**ఎన్నికల్లో గెలుపు ఎన్డీయేదే :** ఈ ఎన్నికల్లో గెలుపు ఎన్డీయేదేనని ఇందులో ఎవరికీ అనుమానం లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. టీడీపీ , జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో బొప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఐదు కోట్ల తెలుగు ప్రజల తరపున ప్రగతివాది ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం. రాష్ట్ర పునర్ నిర్మాణ సభ ఇది. ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని సాకారం చేసే సభ. ఐదేళ్లలో విధ్వంస, అహంకార పాలనతో ప్రజల జీవితాలు నాశనం అయ్యాయి. ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించడానికే మూడు పార్టీలు జట్టు కట్టాయి. రాబోయే ఎన్నికల్లో మీరు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. మీరు మమ్మల్ని ఆశీర్వదించాలి. మా జెండాలు వేరే కావచ్చు. మా అజెండా ఒక్కటే. సంక్షేమం. అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ. ప్రజల కోసం తపించే పవన్‌కల్యాణ్‌కు అభినందనలు. మోదీగారు ఒక వ్యక్తి కాదు. భారతదేశాన్ని విశ్వగురుగా మారుస్తున్న ఒక శక్తి. మోదీ అంటే ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసం.. ప్రపంచ మెచ్చిన మేటి నాయకుడు. ప్రధాన మంత్రి అన్నయోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చారన్నారు. మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు : పేదరికం లేకుండా చేయడం మోడీ కల. మనందరం ఆయన ఆశయాలతో అనుసంధానం కావాలి. వికసిత్ భారత్‌కు ఇదే సరైన సమయం. అందుకు మనమంతా అండగా ఉండాలి. ఇదే నా వాగ్దానం. భారత్‌ను నెంబర్‌వన్ దేశంగా మార్చే శక్తి ఆయనకు ఉంది. భారతీయులు శక్తిమంతమైన జాతిగా చేయడం ఆయన ఆశయం. దేశం దూసుకుపోతోంది. రాష్ట్రంలో సమస్యలు ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత సవాళ్లు, సమస్యలను అధిగమించాం. ఎన్డీయేలో భాగస్వాములయ్యాం. అనేక కార్యక్రమాలు చేశాం. 11 జాతీయ విద్యా సంస్థలను నెలకొల్పాం. అమరావతి నిర్మాణానికి పునాదులు వేశాం. అది పూర్తయి ఉంటే, దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా మారేది. మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన వ్యక్తి జగన్. పోలవరాన్ని గోదావరిలో కలిపారు. సహజ వనరులు దోచేశారు. జె బ్రాండ్‌తో కల్తీ లిక్కర్ తెచ్చి అనేకమంది ప్రజలను బలితీసుకున్నారని విమర్శించారు.
రాష్ట్రాన్ని కాపాడుకోవాలి..ప్రజలు గెలవాలి : పెట్టుబడులు తరిమేశారు. ఐదేళ్లలో రోడ్లు లేవు.. పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధేలేదు. ప్రజలకు మనశ్శాంతి లేదు. బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్ చీకటిమయం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించిన వారిని అణచివేశారు. జగన్ అధికార దాహానికి బాబాయ్ బలయ్యారు. ఇద్దరు చెల్లెళ్లు రోడెక్కి జగన్‌కు ఓటు వేయొద్దని చెబుతున్నారంటే ఏపీ ప్రజలు అర్థం చేసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ పరిపాలన పరంగా ఎన్నో ఇబ్బందులు పడుతోంది. ప్రభుత్వ భవనాలు తాకట్టులో ఉన్నాయి. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి..ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి. మన బిడ్డలు వెలగాలి. అందుకే ఈ పొత్తు. దేశంలో ఎన్డీయే 400ం సీట్లు వస్తాయి. ఏపీలో 25 ఎంపీ సీట్లు గెలిపించే బాధ్యత మీదే. రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# ధర్మానిదే విజయం

**పొత్తుదే గెలుపు..కూటమిదే పీఠం**
**ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాం**
**అవినీతికి నిలయంగా వైసీపీ ప్రభుత్వం**
**బొప్పూడి ప్రజాగళం సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్**

**చిలకలూరిపేట నుంచి ప్రధాన ప్రతినిధి :** రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. టీడీపీ , జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో బొప్పూడిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడారు. అభివృద్ధిలేక అప్పులతో నలిగిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి నరేంద్ర మోడీ రాక బలాన్నిచ్చింది. ఎన్డీయే పునర్ కలయిక ఐదు కోట్ల మందికి ఆనందాన్ని ఇచ్చింది. మూడోసారి ప్రధానమంత్రి అయి హ్యాట్రిక్ కొట్టబోతున్న మోదీకి ఏపీ ప్రజల తరపున ఘన స్వాగతం. 2014లో తిరుపతి వేంకటేశ్వరస్వామి సాక్షిగా ప్రారంభమైన పొత్తు ఇప్పుడు బెజవాడ దుర్గమ్మ సాక్షిగా కొత్త రూపు తీసుకోబోతోంది. అమరావతికి అండగా ఉంటానని చెప్పేందుకే ఆయన వచ్చారు. అమరావతి దేదీప్యమానంగా వెలగబోతోందన్నారు.రామరాజ్యం స్థాపన జరుగబోతోంది : ముఖ్యమంత్రి జగన్ ఒక సారా వ్యాపారిగా మారారు. దేశమంతా డిజిటల్ ట్రాన్సక్షన్ చేస్తుంటే ఏపీలోని మద్యం షాపుల్లో మాత్రమే నగదు చలామణి చేసి దోచుకుంటున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. పారిశ్రామిక ప్రగతి 2019లో 10.24 శాతం ఉండగా.. ఈరోజు -3 శాతానికి దిగజారిపోయింది. అయోధ్యలో రామాలయం కట్టిన మోడీకి రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసిన చిటికనవేలంత రావణాసుడిని తీసేయటం కష్టం కాదు. డబ్బు అండ చూసుకుని ఏదైనా చేయగలనని జగన్ విర్రవీగుతున్నారు. గుజరాత్‌లోని ద్వారక నుంచి వచ్చిన మోడీ ఎన్నికల కురుక్షేత్రంలో పాంచజన్యం పూరిస్తారు. రామరాజ్యం స్థాపన జరుగబోతోంది. ధర్మానిదే విజయం..పొత్తుదే గెలుపు.. కూటమిదే పీఠం అని పవన్ కళ్యాణ్ అన్నారు. పితృదేవతల ముక్తి కోసం వారి వారసులు హిమాలయ పర్వత శ్రేణుల్లోని గంగోత్రి నుంచి మొదలయ్యే గంగానది ధార కోసం ఎలా ఎదురు చూస్తున్నారో అలా నరేంద్ర మోడీ రాక కోసం ఎదురు చూస్తున్నారన్నారు. హిమాలయాల నుంచి గంగమ్మ తల్లి భూమి మీదకు వచ్చి ఎలా సేద దీర్చిందో మన ప్రియతమ ప్రధాని రాక, ఈ ఎన్డీయే పునర్ కలయిక 5 కోట్ల మంది ఆంధ్రులకు అలా ఆనందాన్ని ఇచ్చింది. దేశ ప్రజల ఆశీస్సులతో ముచ్చటగా మూడోసారి ప్రధాని కాబోతూ, హ్యాట్రిక్ కొట్టబోతున్న నరేంద్రమోడీకి ఏపీ ప్రజల నుంచి, జనసేన నుంచి శుభాకాంక్షలు తెలిపారు. 2014లో తిరుపతి బాలాజీ వెంకటేశ్వరస్వామి సాక్షిగా ఈ పొత్తు మొదలైంది. ఇవాళ 2024లో బెజవాడ కనకదుర్గమ్మ సాక్షిగా ఈ పొత్తు మరో రూపం దాల్చుతోంది. అమరావతి దేదీప్యంగా వెలిగిపోవాలని, దానికి నేను అండగా ఉన్నానని మోదీ గారు ఇక్కడికి వచ్చారు. ఐదు కోట్ల మంది ఆంధ్రులకు నేను అండగా ఉన్నానని వచ్చిన మోదీ గారికి ఘనస్వాగతం పలుకుదాం. 2014ను మించిపోయేలా ఈసారి దుర్గమ్మ ఆశీస్సులతో ఘనవిజయం సాధిస్తున్నాం. ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నామన్నారు.
అవినీతికి నిలయంగా మారింది : మోడీ డిజిటల్ భారత్ అంటూ దేశాన్ని ముందుకు తీసుకెళుతుంటే, ఇక్కడున్న వైసీపీ ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా డబ్బు చెల్లింపులతో అవినీతికి నిలయంగా మారింది. ఈ ముఖ్యమంత్రి ఒక సారా వ్యాపారి.




# బ్లాక్ బస్టర్ కాంబో రిపీట్.. 'కార్తికేయ 3'పై అప్‌డేట్ ఇచ్చిన నిఖిల్

2022లో వచ్చిన 'కార్తికేయ 2' సినిమాతో పాన్ ఇండియా లెవెల్?లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ . చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రం దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా వచ్చిన రెండు ఏండ్ల తర్వాత నిఖిల్, చందుల కాంబో రిపీట్ కాబోతుంది. తాజాగా కార్తికేయ 3కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది.ఈ ప్రాజెక్ట్‌పై నిఖిల్ సిద్ధార్థ ఎక్స్ వేదికగా ప్రకటిస్తూ.. సరికొత్త సాహసాన్ని వెతికే పనిలో డాక్టర్ కార్తికేయ నిమగ్నమయ్యారు.

త్వరలో రానున్నాం అంటూ నిఖిల్ రాసుకొచ్చాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా.. 'కార్తికేయ 2'తో పోలిస్తే ఇది భారీ బడ్జెట్‌తో రూపొందించనున్నట్లు టాక్.నిఖిల్ మరోవైపు పాన్ ఇండియా చిత్రం స్వయంభు చేస్తున్నాడు. ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. మలయాళ భామ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాలో నిఖిల్? ఓ యోధుడి? పాత్రలో కనిపించనున్నారు.








# 'ఉస్తాద్ భగత్ సింగ్' టీజర్‌కి ముహూర్తం ఫిక్స్.?

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలలో ఒకటి 'ఉస్తాద్ భగత్ సింగ్' ఈ సినిమాకు గబ్బర్ సింగ్ ఫేమ్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇవ్వనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ఎక్స్ వేదికగా మైత్రి మూవీ మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు."ఎక్స్‌పెక్ట్ ది అన్? ఎక్స్‌పెక్టెడ్" అంటూ మార్చి 19 డేట్‌తో ఓ పోస్ట్ పెట్టింది ఈ మూవీ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్.

ఇక ఈ పోస్టులో పవన్ కళ్యాణ్ డబ్బింగ్ సెషన్‌లో పాల్గొన్న ఫొటోలు కనిపించాయి. అంటే మార్చి 19న ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నారని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. అందుకే పవన్ డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను పోస్ట్ చేశారంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక ఈ ట్వీట్‌ను "లెట్స్ డూ ఇట్ ఎగైన్" అంటూ డైరెక్టర్ హరీష్ శంకర్ రీట్వీట్ చేశారు. మొత్తానికి ఒక్క అప్‌డేట్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ హ్యాష్ ట్యాగ్ ట్విట్టర్‌లో తెగ ట్రెండ్ అవుతుంది.ఇక ఈ మూవీ 2022లోనే మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే కొన్ని షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయం కావడంతో వాయిదా పడింది.





## ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసిన హనుమాన్.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.?




టాలీవుడ్ రీసెంట్ బ్లాక్ బస్టర్ హనుమాన్ ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో తేజ సజ్జా కథానాయకుడిగా నటించాడు. జనవరి 12న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇప్పటివరకు సుమారు రూ.300 కోట్లకు పైగా వసూళ్ళను రాబట్టింది. అయితే థియేటర్‌లో విడుదలై రెండు నెలలకు పైగా అయిన ఇప్పటివరకు ఓటీటీలోకి రాలేదు. ఇక ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు తీపి కబురు అందిస్తూ.. తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది.ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ తదితర భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ విషయాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది అంజనాద్రి అనే ఊహ ప్రాంతం. ఆ వూర్లో హనుమంతు (తేజా సజ్జా) ఒక మామూలు కుర్రాడు. చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ సరదాగా కాలం గడిపేస్తుంటాడు. అనుకోని సంఘటనతో హనుమంతుకి కొన్ని అతీత శక్తులు వస్తాయి. ఆ శక్తుల గురించి తెలుసుకున్న మైఖెల్ (వినయ్‌రాయ్) అంజనాద్రి వస్తాడు. హనుమంతు వద్ద శక్తులని తన వశం చేసుకొని ప్రపంచంలోనే అత్యంత శక్తివంతుడు కావాలనుకుంటాడు.

# మెగాఫోన్ పట్టనున్న కోలీవుడ్ హీరో విశాల్

తమిళ హీరో విశాల్ అనగానే ప్రేక్షకులకు ముందుగా గుర్తుకొచ్చేది యాక్షన్ చిత్రాలే. కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్నాడు. ఇక విశాల్ నుంచి రాబోతున్న తదుపరి పూర్తి యాక్షన్ చిత్రం 'రత్నం'. హరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించాయి. కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సినిమా అనంతరం దర్శకత్వ బాధ్యతలు చేపట్టనున్నాడు విశాల్. కోలీవుడ్ దర్శకుడు మిస్కిన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'డిటెక్టివ్'. ఈ సినిమా తమిళంతో పాటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. అయితే ఈ చిత్రానికి సీక్వెల్ రానుండగా.. 'డిటెక్టివ్ 2'



దర్శకుడిగా మారారు విశాల్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్ట్ పెట్టాడు.25 ఏండ్ల తర్వాత ఎట్టకేలకు నేను అనుకున్న ప్రయాణం మొదలైంది. నా కల, నా ఆకాంక్ష, నా మొదటి ఆలోచన ఎట్టకేలకు నా జీవితంలో నిజం కాబోతోంది. అవును, నా కెరీర్‌లో అత్యంత సవాలుతో కూడిన కొత్త బాధ్యతను తీసుకోబోతున్నా. దర్శకుడిగా పరిచయమవడం అన్నది నా కెరీర్‌లో అత్యంత సవాల్‌తో కూడుకున్నది. నా డైరెక్షన్‌లో వస్తున్నా తొలి చిత్రం చతుప్పరివాలన్2 %ు% చడిటెక్టివ్2 కోసం లండన్ బయలుదేరాం. అజర్‌బైజాన్, మాల్టాల్లో షూటింగ్ చేయబోతున్నాం. దీన్ని వర్ణించడానికి మాటలు రావడం లేదు. మనం పడిన కష్టం ఎప్పుడూ వృథా కాదు అంటూ నా తండ్రి జీకే రెడ్డి, యాక్షన్ కింగ్ అర్జున్ సర్ చెప్పిన మర్చిపోను.

# 'కీడాకోలా' వివాదంపై తొలిసారిగా స్పందించిన దర్శకుడు తరుణ్ భాస్కర్



టాలీవుడ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ దాస్యం తెరకెక్కించిన 'కీడా కోలా' సినిమా వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కొడుకు ఎస్పీ చరణ్ కీడా కోలా టీమ్‌కు లీగల్ నోటీసులు పంపాడు. తన తండ్రి (ఎస్పీ బాలసుబ్రమణ్యం) వాయిస్‌ను ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో రీ క్రియేట్ చేసి కీడా కోలా సినిమాలో వాడుకున్నందుకు 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు. అయితే ఈ కాంట్రవర్సీపై తరుణ్ భాస్కర్ తాజాగా స్పందించారు. కమ్యూనికేషన్ ఇష్యూ వల్లనే ఇదంతా జరిగిందని చెప్పారు.మాకు, ఎస్పీ చరణ్ సార్‌కు మధ్య కొంచెం కమ్యూనికేషన్ గ్యాప్ వచ్చింది. అది మా సైడ్ నుంచి.. చరణ్ సార్ సైడ్ నుంచి కూడా జరిగింది. ఎవరైనా సరే ఏదైనా కొత్తగా చేయాలని అను కుంటారు. అంతే కాకుండా మన సినీ దిగ్గజాలను గౌరవించాల్సిన అవసరం కూడా ఉంది. అంతకు మించి ఏం లేదు. ఎవరినీ అగౌరవపరచాలనే ఉద్దేశం ఏం ఉండదు. మీరు కూడా చూస్తున్నారు.. నేను చేసేది చిన్న సినిమాలు. పెద్ద స్టార్స్ తో ఏదో కమర్షియల్ గా చెయ్యాలని నేను అనుకోను. నాకు కమర్షియల్ మెంటాలిటీ లేదు. మా వరకు ఏదైనా కొత్తగా చేయా లనే ప్రయత్నం చేశాం అని తరుణ్ భాస్కర్ తెలిపాడు.ఇంతకి ఏం జరిగింది?పెళ్లి చూపులు ఫేమ్ తరుణ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంతో వచ్చిన చిత్రం 'కీడా కోలా' . బ్రహ్మానందం, చైతన్య రావు, రాగ్ మయూర్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు. సరికొత్త క్రైమ్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ దగ్గుబాటి రానా సమర్పణలో నవంబర్ 03న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమాలోని ఒక సన్నివేశంలో ఎస్పీ బాలు గొంతుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాడించారు. ఇక అనుమతి లేకుండా వాయిస్ వాడుకున్నందుకు గాను 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు.

# 'యానిమల్' వివాదం.. సందీప్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన జావేద్ అక్తర్

బాలీవుడ్ బ్లాక్ బస్టర్ యానిమల్ సినిమాపై ఇంకా వివాదం కొనసాగుతునే ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై సినీ రాజకీయ ప్రముఖులు విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్ దిగ్గజ లిరిక్ రైటర్ జావేద్ అక్తర్ ఇలాంటి చిత్రాలు ప్రేక్షకులకు ఏం సందేశాలు ఇస్తున్నాయని చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సంచలనం రేపాయి. ఇక దీనికి కౌంటర్‌గా 'యానిమల్' దర్శకుడు సందీప్ వంగా కూడా ఘాటుగా రిప్లయ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది. అయితే తాజాగా సందీప్ వ్యాఖ్యలపై జావేద్ అక్తర్ స్పందించాడు.యానిమల్ సినిమాపై జావేద్ అక్తర్ మాట్లాడుతూ.. ఈ సినిమా దర్శకుడిపై నేను విమర్శలు చేయట్లేదు. ఒక డెమోక్రసీ కంట్రీలో నచ్చిన సినిమాను తీసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది. యానిమల్ లాంటి సినిమాలను ఒక్కటి కాకపోతే రెండు మూడు తీయమనండి. కానీ నా బాధంతా ప్రేక్షకుల గురించే. వారు ఇలాంటి హింసను ప్రేరేపించే చిత్రాలను చూసి ప్రేరణ పొందుతారు. నా 53 ఏండ్ల మూవీ కెరీర్‌లో నా సినిమాలలో సందీప్‌కు ఎక్కడా అసభ్య సన్నివేశాలు, మాటలు కనిపించలేదు. అందుకే నా కొడుకు నిర్మించిన మూవీని ఉదాహరణగా చూపించాడు. అందులో ఫర్హాన్ నటించలేదు. నిర్మించాడంతే అంటూ జావేద్ వెల్లడించాడు.ఇంతకీ ఏం జరిగిందంటే..ఔరంగాబాద్‌లో ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న జావేద్



అక్తర్ ప్రస్తుత సినిమా పరిస్థితుల గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఇటీవల బ్లాక్ బస్టర్ అందుకున్న యానిమల్ సినిమాను పరోక్షంగా ప్రస్తావించాడు. యానిమల్ లాంటి సినిమాలు భారీ విజయాన్ని నమోదు చేయడం ప్రమాదకరమని తెలిపాడు. ఈ సినిమాలో ఒక సీన్‌లో హీరో తన ప్రేమను నిరూపించుకోవడానికి హీరోయిన్ ను బూట్లు నాకాలని అడగడం, అలాగే మరోక సీన్లో మహిళలను చెంపదెబ్బ కొట్టడం సరైనదేనని చెప్పడం వంటివి ఉంటాయి.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Fiat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Edil Kapra, Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35658720, RNI Reg NO: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written